
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 30.0
కనిష్ఠం 22.0
****
నల్లగొండ
5
గురువారం 21 ఆగస్టు 2025



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	583.70 (293.6854)	4,85,872	4,78,384
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.37 (3.78)	8,059	9,561
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	165.35 (32.0877)	4,32,639	4,62,845

చికెన్ ధరలు	లైవ్ : రూ.125	డ్రెస్ : రూ.190	స్కిన్‌లెస్ : రూ.220

యూరియా ఏదయా!



తిప్పర్తి మండల కేంద్రంలో యూరియా కోసం బారులుదీరిన రైతులు

- తిప్పర్తిలో బారులు తీరిన రైతులు
- అప్రమత్తమైన యంత్రాంగం
- కొరత లేదంటున్న అధికారులు
- జిల్లాకు చేరిన 1,000 మెట్రిక్ టన్నుల యూరియా
- అవసరానికి మించి వినియోగమే కారణమని అభిప్రాయం
- నెలాఖరులోగా మరో 4వేల మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం

నల్లగొండ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పత్తి, వరికి యూరియా అవసరం పెరిగింది. భారీ వర్షాలు లేకున్నా, ముసురుతో కూడిన వర్షం కురుస్తుండటంతో యూరియా వినియోగం పెరిగింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 50వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో జిల్లాకు వారం రోజుల్లో మరో 4వేల మెట్రిక్ టన్నులు రానున్నట్లు అధికారులు చెబుతున్నారు. కాగా, బుధవారం తెల్లవారుజాము 3గంటల నుంచే తిప్పర్తి పీఏసీఎస్ వద్ద రైతులు యూరియా కోసం బారులు తీరారు.

జిల్లా వ్యాప్తంగా 5.57లక్షల ఎకరాల్లో పత్తి, 3.50లక్షల ఎకరాల్లో వరిసాగైంది. మరో 1.5 లక్షల ఎకరాల్లో వరినాట్లు ఈ నెలాఖరులోగా పూర్తికానున్నాయి. జూన్ నుంచి సెప్టెంబరు వరకు అంటే వానాకాలానికి సంబంధించి ఈ నాలుగు నెలలకు జిల్లాకు 70వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటికే 45వేల మెట్రిక్ టన్నులను రైతులు కొనుగోలు చేశారు. తిప్పర్తిలో రైతులు బారులు తీరడంతో జిల్లా ఉన్నతాధికారులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తమై ఎరువులను దిగుమతి చేయించారు. ఈ నెల 19న జిల్లాకు 1,000మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి అయ్యింది. 21న జిల్లాకు మరో 2వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుండగా, ఈనెలాఖరులోగా మరో 4వేల మెట్రిక్ టన్నులను దిగుమతికి వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేస్తోంది. నాగార్జునసాగర్ ఎడమకాల్వకు నీటి విడుదల జరగడంతో ఆయకట్టులో ముమ్మరంగా నాట్లు వేస్తున్నారు. అయితే ఆయకట్టు రైతులు జూలై మాసంలోనే పెద్ద మొత్తంలో యూరియాను కొనుగోలు చేసి నిల్వ మిగతా 8వ పేజీలో...

కొరత లేదు : కలెక్టర్

మిర్యాలగూడ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. ఈ నెల 19న రాత్రి జిల్లాకు 510 టన్నుల యూరియా వచ్చిందని, దీన్ని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కేటాయించామన్నారు. రెవెన్యూ, పోలీస్, వ్యవసాయశాఖల అధికారులు సమన్వయంతో యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు లేకుండా చూడాలన్నారు. పెద్ద రైతులు అనవసరంగా యూరియాను నిల్వ చేసుకోకూడదని సూచించారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలో 19,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటి వరకు 14,000 మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని కలెక్టర్‌కు జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్ వివరించారు. వాడపల్లి చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించి యూరియా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్‌ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎరువుల గోదాములను తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్‌ను ఆదేశించారు. తహసీల్దార్లు సైతం తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో ఎరువులు ఉండేలా చూడాలన్నారు. అదేవిధంగా రిటైల్ షాపులకు వచ్చిన యూరియా సక్రమంగా పంపిణీ అయ్యేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



మద్యం దుకాణాల లైసెన్స్

ఫీజు పెంపు

- నవంబరుతో ముగుస్తున్న ప్రస్తుత లైసెన్స్ గడువు
- దరఖాస్తు ఫీజు రూ.3లక్షలకు పెంపు
- ఉమ్మడి జిల్లాలో 336 మద్యం దుకాణాలు

నల్లగొండ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాల నూతన లైసెన్స్‌ల జారీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఖజానాకు భారీగా డబ్బు సమకూర్చేందుకు దరఖాస్తు ఫీజును రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచుతూ నిర్ణయించింది. 2025-27 సంవత్సరానికి సంబంధించి రెండేళ్ల కోసం లైసెన్స్ జారీ చేయనున్నారు. అదేవిధంగా మద్యం దుకాణాల కేటాయింపును రిజర్వేషన్లను కూడా ప్రకటించింది. గౌడలకు 15శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 5శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనుంది. ఆరు స్లాబ్‌ల ద్వారా లైసెన్స్‌లు ఎక్సైజ్‌శాఖ జారీ చేయనుంది.

జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం మద్యం దుకాణాల లైసెన్స్‌లను ఆరు స్లాబ్‌ల ఆధారంగా కేటాయింపు చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్ గడువు ఈ ఏడాది నవంబరుతో ముగుస్తుంది. డిసెంబరు 1 నుంచి 2027 నవంబరు 30వ తేదీ వరకు మద్యం దుకాణాల కోసం కొత్త లైసెన్స్‌లు జారీ చేస్తారు. దుకాణాలను లాటరీ ద్వారా ఎక్సైజ్‌శాఖ ఎంపిక చేస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మొత్తం 336 మద్యం దుకాణాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 155, యాదాద్రి జిల్లాలో 82, సూర్యాపేట జిల్లాలో 99 మద్యం దుకాణాలు ఉన్నాయి. లైసెన్స్ కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి లాటరీలో దుకాణం దక్కకపోతే డిపాజిట్‌ను తిరిగి చెల్లించరు. లైసెన్స్‌ల జారీతో ఈసారి ప్రభుత్వానికి భారీగా ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

గతంలో 15,266 దరఖాస్తులు

మద్యం దుకాణాలకు 2023లో నిర్వహించిన టెండర్లకు మిగతా 8వ పేజీలో...

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్



దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

దేవరకొండ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న రూ.8500కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆర్డీవో రమణారెడ్డికి వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నాలుగేళ్లుగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, లేదంటే బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చొల్లేటి భాస్కరచారి, వరికుప్పల శ్రీను, పున్న వెంకటేష్, శ్యాంసన్, బుర్రి వెంకన్న, ఖాదర్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలి

రెడ్డి జాగృతి సంఘు నాయకులు



ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

నల్లగొండ టౌన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్‌తోపాటు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి జాగృతి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, అగ్రవర్ణాలనే పేరు కారణంగా ఆర్థికంగా బలహీన వర్గంగా జీవిస్తున్నవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. ఈ నిరసనకు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి, వ్యవస్థాపక సభ్యుడు నీరుడు దయాకర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలుగుబెల్లి రాంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గాదె సైదిరెడ్డి, కోట్ల అశోక్‌రెడ్డి, మైలా మురళీధర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోరెడ్డి కవిత, వర్కింగ్ ప్రెసిడెంట్ మేక సోమిరెడ్డి, మెండు శ్రీకాంత్‌రెడ్డి, పెంజర్ల మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్శన్‌గౌడ్

నల్లగొండ టౌన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగమొల్ల దర్శన్‌గౌడ్ డిమాండ్ చేశారు. సెప్టెంబరు 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న సీపీఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభ పోస్టర్‌ను బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌తోపాటు ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల(డైట్)లు, ప్రభుత్వ డైట్ కళాశాలలో ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగులకు భద్రత లేని సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం ఆత్మగౌరవంతో జీవించాలని కోరుతూ సెప్టెంబరు 1న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్ మాట్లాడుతూ, సీపీఎస్ విధానంతో ఉద్యోగ విరమణ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్, హెల్త్‌కార్డులు లేక ఆర్థిక, అనారోగ్య సమస్యలతో మానసిక ఆందోళన చెందుతున్నారన్నారు. ఉద్యోగుల సంక్షేమం ప్రభుత్వాల బాధ్యతని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శిరందాసు, కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలి : కలెక్టర్

హాలియా, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల వైద్యులు వారి పరిధిలోని పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం హాలియాలోని 30 పడకల ఆస్పత్రిని ఆమె తనిఖీ చేశారు. ఆస్పత్రి నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఓపీ, ఏఎన్‌సీ, మందులు, ఇతర రిజిస్టర్లను పరిశీలించారు. టైఫాయిడ్ కేసులు ఎక్కువగా వస్తున్నాయని, అందుకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు వారి పరిధిలోని వసతి గృహాలను, పాఠశాలలను తప్పనిసరిగా సందర్శించి విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. 30 పడకల ఆస్పత్రి నిర్మాణం చివరి దశకు చేరిందని, ఇక్కడ పని చేసేందుకు అవసరమైన వైద్యుల విషయంలో దృష్టి సారించాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ మాతృ నాయక్‌ను ఆదేశించారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిప్యూటీ డీఎంహెచ్‌వో రవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణా, తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీవో సుజాత, ఆర్ఐ నవీన్, ఉన్నారు.



హాలియా ఆస్పత్రిలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నాణ్యమైన ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

(ఆంధ్రజ్యోతి, తిప్పర్తి): వచ్చే సీజన్‌లో రైతుల నుంచి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవిని ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్‌యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ ధాన్యం శుభ్రం చేసే యంత్రం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యంత్రం పనితీరు బాగుందని, యంత్రం 3గంటలు పనిచేస్తే అయ్యే ఖర్చు, పని విధానంపై పూర్తిగా వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎవ్వరూ ఎక్కువ మొత్తంలో యూరియా నిల్వ చేసుకోవద్దని సూచించారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, అధికారులు వెంకటేశం, హరీష్, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పాశం సంపత్‌రెడ్డి, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

వెంటనే యూరియా సరఫరా చేయాలి



నల్లగొండలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగార్జున

నల్లగొండ రూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పంటలు సాగు చేసే సమయంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే యూరియాను సరఫరా చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని డీవీకే రోడ్డు సమీపంలోని ఓ ఎరువుల దుకాణం వద్ద సీపీఎం నాయకులు రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతులు పనులు వదులుకొని యూరియా కోసం రాత్రి నుంచి దుకాణం ఎదుట పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా సరఫరా చేయలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు రాజ్యమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం వద్ద సాగు వివరాలు, రైతుల గణాంకాలు ఉన్నా ఎరువులు సరఫరా చేయకపోవడం దుర్మార్గమన్నారు. రైతుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి కనీస అవగాహన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే యూరియా సరఫరా చేసి రైతుల ఇబ్బందులు తీర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొండ అనురాధ, నరవరా సైదులు, కొండా వెంకన్న, మానుపాటి ఎల్లయ్య, పాల్గొన్నారు.

క్యాంప్ కార్యాలయంగా మార్చడం సిగ్గుచేటు



కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ టౌన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంగా మార్చుకోవడం సిగ్గుచేటని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయంగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం బీజేపీ నాయకులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్‌అండ్‌బీ అతిథి గృహాన్ని అధునాతన సౌకర్యాలతో నూతనంగా నిర్మించాలని గత ప్రభుత్వం రూ.6.25కోట్లను కేటాయించగా, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆ జీవోను రద్దు చేసి మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంగా మార్చి, ఇందిరాభవన్‌గా నామకరణం చేయడం సిగ్గుచేటన్నారు. దీంతో జిల్లా కేంద్రానికి వచ్చే అతిథులకు వసతి సౌకర్యం లేక, ప్రజలను కలిసేందుకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. క్యాంప్ కార్యాలయాన్ని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంగానే ఉంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, కన్వీనర్ బండారు ప్రసాద్, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, పకీరు మోహన్‌రెడ్డి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, బీపంగి జగ్జీవన్ కనకయ్య, గుండ్లపల్లి శాంతిస్వరూప్, కటకం శ్రీధర్, పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

ఏటీడీవో శ్రీనివాసులు

పెద్దవూర, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు సీజనల్ వ్యాధులకు గురికాకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఏటీడీవో ఎం.శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. హాస్టల్ రికార్డులు, స్టోర్ రూమ్, వంటగది, తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల సిబ్బందితో సమావేశం నిర్వహించి విద్యార్థులు సీజనల్ వ్యాధులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆహార పదార్థాలను వేడిగా అందించాలన్నారు. ఆయన వెంట పాఠశాల హెచ్ఎం డి.బాలాజీ, హాస్టల్ వార్డెన్ కొల్లు బాలకృష్ణ, ఉపాధ్యాయులు రాంరెడ్డి, ఏఎన్ఎం జ్యోతి, సిబ్బంది కమలమ్మ, నాగేందర్, రాము, లింగయ్య, సాంబయ్య, తదితరులు ఉన్నారు.



హాస్టల్ సిబ్బందితో మాట్లాడుతున్న ఏటీడీవో శ్రీనివాసులు

విద్యావేత్త చిన వెంకట్‌రెడ్డి
కన్నుమూత 6



సాగర్ 26 గేట్ల నుంచి
నీటి విడుదల
అలుగుపోస్తున్న డిండి రిజర్వాయర్ 7

నార్కట్‌పల్లి పెద్ద చెరువు పేరు మార్పు
వేణుగోపాలస్వామి చెరువుగా నామకరణం 7

ప్రాణం తీసిన ఈత సరదా


నందు లాల్(ఫైల్)

బొమ్మలరామారం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఈత సరదా వ్యక్తి ప్రాణం తీసింది. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలంలోని మర్యాల గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని ఘజీపూర్ జిల్లా, కసిమబాద్ మండలం, మండ్ఘపూర్ గ్రామానికి చెందిన నందు లాల్(24) మర్యాల గ్రామ సమీపంలో గల బాలాజీ స్టోన్ క్రషర్‌లో పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం ఐదుగురు కార్మికులతో కలిసి ఈతకు వెళ్లాడు. ఈ క్రమంలో కుంటలోనే మునిగిపోయాడు. తోటి కార్మికులు ఎంత వెతికినా నందులాల్ ఆచూకీ లభించలేదు. క్రషర్ యాజమాన్యం ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లారు. గజ ఈతగాళ్లతో వెతికినా ఫలితం లేకపోవడంతో, ఫైర్‌సిబ్బందిని పిలిపించి మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వెతికారు. చీకటి పడడంతో ఆ ప్రయత్నాలు విరమించుకున్నారు. బుధవారం ఉదయం ఫైర్ సిబ్బంది మళ్లీ వెతకడంతో నందులాల్ మృతదేహం లభించింది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బుగ్గ శ్రీశైలం తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలలకు నోటీసులు

మఠంపల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధన అతిక్రమించిన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని ఎన్‌సీఎల్, మాన్‌ఫోర్ట్ పాఠశాలలకు నోటీసులను జారీ చేసినట్లు ఎంఈవో వెంకటాచారి బుధవారం తెలిపారు. అల్పపీడన ప్రభావం వల్ల ఏర్పడిన భారీ వర్షాల నేపథ్యంలో సూర్యాపేట జిల్లాను వాతవారణశాఖ రెడ్‌జోన్‌గా ప్రకటించింది. దీంతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్‌పవర్ ఈ నెల 14 గురువారం జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. కానీ మఠంపల్లి మండలంలోని మాన్‌ఫోర్ట్ పాఠశాల, మట్టపల్లిలోని సింహపురి వద్ద గల ఎన్‌సీఎల్ పాఠశాల యాజమాన్యం కలెక్టర్ ఆదేశాలకు బేఖాతర్ చేసి పాఠశాలను నడిపించారు. పాఠశాల నిర్వహణపై సోషల్ మీడియాలో అదేరోజు వైరల్ అయింది. దీనిపై స్పందించిన కలెక్టర్ ఆదేశాలు పాటించని పాఠశాలలకు నోటీసులు ఇవ్వాలని ఎంఈవోను ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలలకు నోటీసులు అందించినట్లు ఎంఈవో తెలిపారు. పాఠశాల ఎందుకు తెరిచారో రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసుల్లో కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో వృద్ధురాలు మృతి


జింకల సత్తమ్మ(ఫైల్)

మర్రిగూడ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రిలో వృద్ధురాలు మృతిచెందింది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలోని 30పడకల సామాజిక ప్రభుత్వ ఆరోగ్య ఆస్పత్రిలో బుధవారం జరిగింది. మృతురాలి కుమారుడు జింకల బిక్షం తెలిపిన వివరాల ప్రకారం... విరోచనాలతో బాధపడుతున్న వట్టిపల్లి గ్రామానికి చెందిన జింకల సత్తమ్మ(65)ను కుమారుడు బిక్షం మంగళవారం ఉదయం మర్రిగూడ 30పడకల ప్రభుత్వ ఆరోగ్య ఆస్పత్రికి తీసుకొచ్చాడు. డాక్టర్లు వైద్యసేవలు అందించగా కొద్దిగా, కోలుకున్నాక మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఇంటికి తీసుకెళ్లాడు. మళ్లీ అస్వస్థతకు గురవడంతో తిరిగి బుధవారం ఆసుపత్రికి తీసుకొచ్చాడు. చికిత్స పొందుతుండగా సత్తమ్మకు అకస్మాత్తుగా ఊపిరి రావడం లేదని గమనించిన కుమారుడు బిక్షం పక్కనే ఉన్న నర్సులకు విషయం చెప్పాడు. ఆక్సిజన్ పెట్టండి.. లేదా డాక్టర్‌ను పిలవాలని చెప్పినప్పటికీ నర్సులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని బిక్షం ఆవేదన వ్యక్తం చేశాడు. డాక్టర్‌ను పిలవాలని పలుసార్లు నర్సులను వేడుకున్నప్పటికీ వైద్య సేవలు అందించకుండా డాక్టర్లకు చెప్పకపోవడంతో తాను కిందికి వెళ్లి డాక్టర్లు తీసుకొని వచ్చేసరికి తన తల్లి అప్పటికే మృతిచెందిందని ఆవేదన వ్యక్తం చేశాడు. నర్సులు సకాలంలో స్పందించి ఉంటే తన తల్లి బతికేదని రోదించాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ కృష్ణారెడ్డి ఆస్పత్రికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబసభ్యులతో మాట్లాడి మృతదేహాన్ని వట్టిపల్లికి తరలించారు. విషయంపై ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్‌నాయక్‌ను వివరణ కోరగా మంగళవారం వైద్యం కోసం ఆసుపత్రికి తీసుకువచ్చారని వైద్యం చేసి ఇంటికి పంపించామని తెలిపారు.

క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్.. అరగంట నరకయాతన



క్యాబిన్‌లో ఇరుక్కున్న లారీ డ్రైవర్

మోతె, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): రోడ్డు వెంట ఆగిఉన్న ఆయిల్ ట్యాంకర్‌ను వెనుక నుంచి ఢీకొనడంతో లారీ ముందు భాగం ధ్వంసమైంది. క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్ అరగంట పాటు నరకయాతన అనుభవించాడు. ఈ సంఘటన సూర్యాపేట-ఖమ్మం రహదారిలో మోతె మండల పరిధిలోని హుస్సేనాబాద స్టేజీ సమీపంలో బుధవారం జరిగింది. ఎస్ఐ అజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి ఖమ్మంకు ఇండియన్ ఆయిల్ ట్యాంకర్‌తో వెళ్తున్న ట్యాంకర్ టైరు పగిలిపోవడంతో రోడ్డు వెంబడి నిలిపి మరమ్మతులు చేస్తున్నారు. సూర్యాపేట నుంచి ఖమ్మం వస్తున్న లారీ డ్రైవర్ అతివేగంతో లారీ నడపడంతో ఆగి ఉన్న ట్యాంకర్‌ను తప్పించలేక బ్రేకులు పడకపోవడంతో ఆయిల్ ట్యాంకర్ వెనకాల భాగాన్ని ఢీకొంది. లారీ ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. డ్రైవర్ ఇంద్రజిత్తు మండల్ లారీ సీటులో కాళ్లు విరిగి క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. స్థానికులు పోలీసులు, నేషనల్ హైవే సిబ్బంది సహాయంతో డ్రైవర్‌ను బయటకు తీసి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ధ్వంసమైన లారీని పోలీసులు స్టేషన్‌కు తరలించారు. విచారణ చేపట్టి కేసు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

రోడ్డులో దిగబడిన ఎరువుల లోడ్ లారీ


రహదారిలో ఇరుక్కున్న ఎరువుల లోడు లారీ

చండూరు రూరల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామ శివారులో బుధవారం తెల్లవారు జామున ఎరువుల లోడ్ లారీ నడిరోడ్డుపై దిగబడింది. ఇటీవల కురిసిన వర్షాలకు చండూరు మండలం బంగారిగడ్డ రోడ్లపై గుంతలు ఏర్పడి, నీళ్లు నిలిచాయి. నాంపల్లి మండలానికి వెళ్లాల్సిన ఎరువుల లోడ్ లారీ బుధవారం తెల్లవారుజామున బంగారిగడ్డ గ్రామం మీదుగా వెళ్తున్న క్రమంలో నడిరోడ్డుపై వెనక టైర్లు పూర్తిగా రోడ్డు మధ్యలో ఉన్న గుంతలో దిగబడింది. దీంతో లారీ డ్రైవర్ ఒక్కడే బయటకు తీసేందుకు ప్రయత్నించి, తెల్లవారు జామున తెల్లవారుజాము తర్వాత గ్రామస్థులు ఎక్సకవేటర్ సహాయంతో బయటకు తీశారు. దీంతో అటుగా వెళ్తున్న వాహనదారులు, స్కూల్ బస్సులు చాలా సేపు నిలిచిపోయి ఇబ్బందులకు గురయ్యారు.

పెంపుడు కుక్కపై అభిమానం

● ఐదో రోజున 150మందికి అన్నదానం


పింకి ఫొటో వద్ద సామేల్

మునగాల రూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాలె సామేల్ ఆయన సతీమణి జయమ్మ మూగజీవిపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమ ఇంట్లో 14 సంవత్సరాలుగా పెంచుకున్న కుక్క (లక్కీ) ఈ నెల 16న అనారోగ్యంతో మృతిచెందగా, వారు మానసిక వేదనకు గురయ్యారు. లక్కీ ఆత్మకు శాంతి చేకూరాలని బుధవారం 5వ రోజున ఖర్మకాండలు నిర్వహించి, సుమారు 150మందికి అన్నదానం చేశారు. మూగజీవి పట్ల ఇంత ప్రేమ పెంచుకున్న వారిని గ్రామస్థులు అభినందించారు.

జనాల మధ్యన ఆబోతు

పాలకవీడు: ఆంబోతు(దేవుడిని నమ్ముకుని ఊరు మీద వదిలేసిన ఎద్దు) జనాల మధ్యనే ఉంటూ ప్రజలతో మమేకమై తిరుగుతోంది. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని మీగడంపాడు తండాలో ఆంబోతు గ్రామంలోని వీధుల్లోకి వచ్చి జనాలమధ్యనే ప్రశాంతంగా ఉండడం.. ఫంక్షన్లల్లో జనాలు ఉన్న చోట నిలడడటంతో గ్రామస్థులకు కూడా అలవాటుగా మారింది. ఇటీవల మీగడంపాడు తండాలో గిరిజన రైతు రూపావత్ చిన్నా నాయక్(54) మృతిచెందారు. భౌతికకాయాన్ని చూడటానికి గ్రామ ప్రజలు వచ్చారు. ఆ సమయంలో ఆంబోతు అలవాటులో భాగంగా చిన్నానాయక్ పక్కన, జనాల మధ్య ఉన్న దృశ్యాలను కొందరు మొబైల్ ఫోన్లలో బంధించి సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి వైరల్‌గా మారాయి.

సైకిల్‌పై గస్తీ.. చలో బస్తీ



● సైకిళ్లపై పెట్రోలింగ్‌తో నేరుగా ప్రజల వద్దకు పోలీసులు ● శాంతి భద్రతలు, తదితర అంశాల పర్యవేక్షణ ● వాహనాలు వెళ్లలేని గల్లిల్లోకి వెళ్లే అవకాశం

ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, విజుబుల్ పోలీసింగ్ తదితర బహుళ ప్రయోజనాల లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ అమల్లోకి తెచ్చిన సైకిల్ పెట్రోలింగ్ యాదాద్రిభువనగిరి జిల్లాలో సాగుతోంది. పట్టణాల్లో పోలీస్ సైకిల్ పెట్రోలింగ్ మెరుగ్గ కొనసాగుతుండగా, గ్రామీణ ప్రాంతాల్లో నెమ్మదించింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని 18 పోలీస్‌స్టేషన్లకు గతంలోనే రాచకొండ కమిషనరేట్ 38సైకిళ్లు అందజేశారు. 19 బృందాలు ఏర్పాటు చేశారు.

● ఆంధ్రజ్యోతి, భువనగిరి టౌన్


బీబీనగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న సైకిల్ పెట్రోలింగ్ బృందం (ఫైల్)

విజుబుల్ పోలీసింగ్, క్విక్ రెస్పాన్స్ టెక్నాలజీ (వి క్యూ టీ) విధానంతో పోలీసులు ప్రజలకు చేరువయ్యే లక్ష్యంతో తెలంగాణ పోలీస్‌శాఖ సైకిల్ పెట్రోలింగ్‌ను అమలులోకి తెచ్చింది. మొదట రాచకొండ కమిషనరేట్, వరంగల్‌లో అమలు చేస్తున్నారు. అలాగే రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎఫ్‌ఆర్‌సీసీ (ఫస్ట్ రెస్పాండ్ కమాండ్ సెంటర్)ను ఏర్పాటు చేసి శాంతి భద్రతలు, తదితర అంశాలను పర్యవేక్షిస్తున్నారు. అత్యవసర కాల్స్ అందిన 10నిమిషాలలో పోలీసులు బ్లూ కోట్స్, కార్లు ఇతర వాహనాలతో పాటు సైకిళ్లపై కూడా పోలీసులు వెళ్లాలని మరో లక్ష్యం. సైకిళ్లపై వెళ్లడం ద్వారా ప్రజలను పోలీసులు నేరుగా కలవచ్చు. ఎక్కువ సేపు పెట్రోలింగ్ చేయవచ్చనే ఉద్దేశంతో సమీపం నుంచి వెళ్తున్న పోలీసులను అత్యవసరమనుకుంటే ప్రజలు ఆపి మాట్లాడవచ్చు. సైకిళ్లపై నెమ్మదిగా వెళ్లడం ద్వారా పరిసరాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించవచ్చు. వాహనాలు వెళ్లలేని ఇరుకైన గల్లీల్లోకి కూడా సైకిళ్లపై వెళ్లడం ద్వారా ప్రజలకు భరోసా లభిస్తుంది. అదే సమయంలో ప్రజలతో స్నేహ పూర్వకంగా ఉండే అవకాశాలు పోలీసులకు లభిస్తాయి. సైకిల్ తొక్కడం ద్వారా పోలీసుల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పోలీసు అధికారులు చెబుతున్నారు.

గ్రామాల్లో కానరాని సైకిల్ పెట్రోలింగ్

బహుళ లక్ష్యాలతో అమల్లోకి తెచ్చిన సైకిల్ పెట్రోలింగ్ అవే బహుళ కారణాలతో ఆశించిన ఫలితాలు లభించడం లేదని అధికారులు పేర్కొంటున్నారు. పట్టణాల్లో ఈ విధానం కాస్త మెరుగ్గా అమలవుతోంది. పోలీస్‌స్టేషన్ నుంచి సైకిల్‌పై బయలుదేరిన వెంటనే ప్రజలు కలవడం, బస్తీలన్నీ స్వల్ప దూరంలోనే ఉండడం, రహదారులు, వీధి దీపాలు, తదితర సదుపాయాలు ఉండే కారణాలతో పోలీసులు సైకిళ్లపై వెళ్లేందుకు వెనుకంజ వేయడం లేదు. కానీ మండల పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. పోలీస్‌స్టేషన్, గ్రామాల మధ్య దూరం ఉండడంతో పాటు పలు కారణాలతో సైకిల్ పెట్రోలింగ్ ముందుకు సాగడం లేదని తెలుస్తోంది. కొన్ని మండల పోలీస్‌స్టేషన్ల పరిధిలో కొద్దిమేర అమలవుతున్నప్పటికీ మరికొన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆ ఆనవాళ్లే లేవని, ఆయా మండలాల ప్రజలు అంటున్నారు. అయితే సైకిల్ పెట్రోలింగ్ ద్వారా ఛేదించిన, నియంత్రించిన ఘటనలు, కేసులేవి ఇప్పటి వరకు నమోదు కాలేదని పోలీస్ సిబ్బంది అంటున్నారు.

ప్రతిరోజూ సైకిల్ పెట్రోలింగ్



భువనగిరి టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రతిరోజూ సైకిల్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. రద్దీగా ఉండే ప్రాంతాల్లో కానిస్టేబుల్స్ సైకిళ్లపై వెళ్తున్నారు. అవసరమైతే రాత్రి పూట కూడా గల్లీలలో సైకిళ్లపై తిరుగుతున్నారు. ఇందుకు ప్రత్యేక బీట్ ఏర్పాటు చేశాము. సైకిల్ పెట్రోలింగ్‌తో పోలీసులు ప్రజలకు చేరువతుతున్నారు. అదే సమయంలో పలు సమాచారాలను ప్రజలు ఇస్తున్నారు.

రమేష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ భువనగిరి టౌన్.

విద్యావేత్త చినవెంకట్‌రెడ్డి కన్నుమూత


నివాళులర్పిస్తున్న మాజీమంత్రి జగదీష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుమ్ముల మోహన్‌రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, నల్లగొండ కల్చరల్, నల్లగొండ రూరల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లాకేంద్రానికి చెందిన విద్యావేత్త కొండకింది చిన వెంకట్‌రెడ్డి(97) మంగళవారంరాత్రి నల్లగొండలోని తన నివాసంలో మృతిచెందారు. కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలంలోని ఓగోడు గ్రామానికి చెందిన కొండకింది నర్సమ్మ, రంగారెడ్డి దంపతులకు 1929 సంవత్సరం సెప్టెంబరు 18వ తేదీన వెంకట్‌రెడ్డి జన్మించారు. అర్వపల్లి మండలం తిమ్మాపురంలో గ్రామానికి చెందిన మేనమామ వద్ద ఆయన విద్యాభ్యాసం కొనసాగింది. 1947లో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి హెచ్ఎంగా పనిచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం విద్యావేత్తగా, రాజకీయ నాయకుడిగా, సామాజిక కార్యకర్తగా, శాంతి సంఘం సభ్యుడిగా అనేక బాధ్యతలు పోషించారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి గుర్తింపు పొందారు. ఆయన సేవలకు గుర్తింపుగా మదర్ థెరిస్సా ఇంటర్నేషనల్ అవార్డు, రాష్ట్రస్థాయిలో బెస్ట్ సీనియర్ సిటిజన్ అవార్డు, గ్లోబల్ పీస్ అవార్డుతో పాటు పలు అవార్డులు దక్కాయి. సాహిత్య రంగంపై ఉన్న అభిమానంతో ఆయన సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు. అనేక మంది బాలబాలికలను కళాకారులుగా తీర్చిదిద్దారు. వెంకట్‌రెడ్డి నేత్రాలను ఆయన కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చారిట్రబుల్ ట్రస్ట్‌కు దానం చేశారు.

పలువురి సంతాపం

చిన వెంకట్‌రెడ్డి అకాల మృతికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చిన వెంకట్‌రెడ్డితో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు. మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్‌లు చిన వెంకట్‌రెడ్డి భౌతికకాయానికి పూలగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. క్రైై నేషనల్ ఎలక్ట్ ప్రెసిడెంట్ గుమ్మి రాంరెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బండారు ప్రసాద్‌తో పాటు నాంపల్లి మనోహర్, ఏదుళ్ల శ్రీధర్‌రెడ్డి, సముద్రాల శ్రీనివాస్ తదితరులు చిన్న వెంకట్‌రెడ్డి పార్థీవదేహానికి నివాళులర్పించారు. డ్వాట్ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కారావు వెంకట్‌రెడ్డి, పట్టణ ప్రముఖులు, కవులు, రచయితలు, సాహితీ వేత్తలు, వివిధ రాజకీయ నాయకులు వెంకట్‌రెడ్డి మృతికి సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తదితరులు ఉన్నారు.


చిన వెంకట్‌రెడ్డి (ఫైల్)

డ్రంకెన్ డ్రైవ్‌లో పలువురికి జరిమానా

సూర్యాపేటక్రైం, ఆగస్టు 20, (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో వాహనాలు నడిపిన ఒకరికి జైలు శిక్ష, పలువురికి జరిమానా విధించారు. సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ ఆర్. సాయిరాం తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 19వ తేదీన సూర్యాపేట జిల్లాకేంద్రంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఆరుగురు మోతాదుకు మించి మద్యం సేవించి వాహనాలు నడపడంతో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డారు. వారిని బుధవారం సూర్యాపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ కోర్టులో హాజరు పర్చగా సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ బీవీ రమణ ఒకరికి ఒక రోజు జైలుశిక్ష, రూ.2వేల జరిమానా, మిగిలిన ఐదుగురికి కలిపి రూ.7,500 జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

ద్విచక్ర వాహనం చోరీ

భువనగిరి టౌన్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రం భువనగిరిలోని న్యూభారత్ ఆసుపత్రికి వైద్య చికిత్స కోసం వచ్చిన మండలంలోని కేసారం గ్రామానికి చెందిన అంజయ్యగౌడ్ బైక్ బుధవారం చోరీకి గురైంది. ఆసుపత్రి ఎదుట నిలిపి లోపలికి వెళ్లివచ్చేసరికి బైక్ కనిపించలేదు. దీంతో పరిసరాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో బాధితుడు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజీలలో అనుమానితుడిగా ఓ వ్యక్తిని గుర్తించి ఆ దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాపాటకు బహువచనం ప్రజానాట్యమండలి

● సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ



కార్యక్రమంలో మాట్లాడుతున్న సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ

రామన్నపేట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాటకు బహువచనం ప్రజానాట్యమండలి అని సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలకేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో బుధవారం జరిగిన వీధినాటక ఉత్సవాల సభలో ఆయన మాట్లాడారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుంచి నేటి ప్రజాపోరాటాలకు వరకు ప్రజానాట్యమండలిది వన్నె తగ్గదని పాత్ర అని అన్నారు. జానపద రూపాలు అంతరించిపోతున్న తరుణంలో సబ్బండ కళారూపాల ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజా కళలకు చావులేదని, భూ ప్రపంచం ఉన్నంతవరకు ప్రజా పోరాటాలు ఉన్నంతవరకు పాటకు ప్రాణం ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ ప్రజా పోరాటాలకు ఆయుధం ఇచ్చింది కళారూపాలే అన్నారు. నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో వస్తున్న వింత పోకడలో ప్రజా కళలు పెట్టుబడిదారులు చేతుల్లోకి వెళతున్నాయని, సినిమాలు ఇతర రూపాల్లో అవి వికృత రూపం దాల్చుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ ప్రజా గాయని వేముల పుష్ప, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, మాజీ నాయకులు ఎండీ జహంగీర్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివకుమార్, ఈర్లపల్లి ముత్యాలు, దేశపాక రవి, కూరెళ్ళ నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు లింకు రోడ్లు నిర్మించాలి


రోడ్లు పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

నల్లగొండ రూరల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): గ్రామాలను నుంచి సమీప గ్రామాలు, జిల్లాకేంద్రాలకు వెళ్లడానికి రోడ్లు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. నల్లగొండ జిల్లా నల్లగొండ మండల పరిధిలోని జి. చెన్నారం గ్రామంలోని రోడ్లను బుధవారం పరిశీలించారు. రైతులు పండించిన పంటలను మార్కెట్‌కు తీసుకురావడానికి, ప్రజలు కూడా నడవలేని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం పత్రికలకే పరిమితమైన ప్రకటనలు చేస్తోందని, వాస్తవానికి ఒక్క రోడ్డు కూడా సరిచేయని దుస్థితి కొనసాగుతుందని విమర్శించారు. చెన్నారం నుంచి అనంతారం వరకు వెళ్లే రహదారి నుంచి వందలాది మంది రైతులు ట్రాక్టర్లు, వరి కోత మిషన్లు తరలించడానికి వినియోగిస్తున్నారని తెలిపారు. వెంటనే నిధులు మంజూరు చేసి రహదారిని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలుపురాజు సైదులు, కొండా వెంకన్న పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి


కస్తూర్బా పాఠశాలను పరిశీలిస్తున్న అధికారులు

శాలిగౌరారం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని నల్లగొండ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి, శాలిగౌరారం మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా శాలిగౌరారంలోని సింగిల్ విండో గోదాంను శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలో ఉన్న రికార్డులను, ఎరువులను పరిశీలించారు. అనంతరం కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలను పరిశీలించారు. వంటగదులను, తరగతి గదులను పరిశీంచారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ జహీరుద్దీన్, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, సింగిల్ విండో సీఈవో నిమ్మల ఆంజనేయులు, కేజీబీవీ ఎస్‌వో నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణి మృతి కేసులో భర్త సహా ఏడుగురు అరెస్టు

● అబార్షన్ వికటించి అధిక రక్తస్రావంతో మృతి ● తుంగతుర్తిలో ఈ నెల 15న ఘటన



వివరాలు వెల్లడిస్తున్న సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్

సూర్యాపేటక్రైం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): గర్భిణికి గర్భవిచ్ఛిత్తి చేసి ఆమె మృతికి కారణమైన ఘటనలో భర్త సహా ఏడుగురిని సూర్యాపేట జిల్లా తుంగతుర్తి పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్ కేసు వివరాలు వెల్లడించారు. మద్దిరాల మండలం గోరెంట్ల గ్రామానికి చెందిన పెయింటర్‌గా పనిచేసే బయగల శ్రీనివాస్-విజిత దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మూడోసారి గర్భందాల్చిన విజితకు స్కానింగ్ చేయించేందుకు భర్త శ్రీనివాస్ ఖమ్మం పట్టణానికి చెందిన నర్సు తుమ్మచర్ల అరుణను సంప్రదించాడు. ఇందుకోసం ఖమ్మంలో పోలంపల్లి కల్పన నిర్వహించే ప్రైవేట్ క్లినిక్‌లో స్కానింగ్ చేయించేందుకు అరుణ మాట్లాడుకుంది. అక్కడ స్కానింగ్ యంత్రం లేకపోవడంతో ఖమ్మంకు చెందిన పులి వీరభద్రరావు ద్వారా యంత్రాన్ని తీసుకువచ్చి, స్కానింగ్ చేసేందుకు ల్యాబ్ టెక్నీషియన్ అశోక్‌ను సంప్రదించింది. ఈ నెల 2వ తేదీన ఖమ్మంలో విజితకు స్కానింగ్ చేయగా, ఆడపిల్ల అని తేలటంతో అబార్షన్ చేయించాలని భర్త భావించాడు. దీంతో సూర్యాపేట జిల్లా నాగారం మండలం పసునూరు గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు పానుగంటి సతీష్ ద్వారా తుంగతుర్తిలోని సాయి బాలాజీ క్లినిక్ నిర్వాహకుడైన ఆర్ఎంపీ వైద్యుడు బండి శ్రీనివాస్‌ను సంప్రదించారు. ఈ నెల 15న విజితకు తుంగతుర్తిలోని సాయిబాలాజీ క్లినిక్‌లో అబార్షన్ చే యగా, వైద్యం వికటించి అధిక రక్తస్రావంతో మృతిచెందింది. ఈ ఘటనపై తుంగతుర్తి సీఐ నర్సింహారావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసిన పోలీసులు విజిత మృతికి కారకులైన ఆమె భర్త శ్రీనివాస్, అబార్షన్ చేసిన ఆర్ఎంపీ బండి శ్రీనివాస్, సహకరించిన మరో ఆర్ఎంపీ పానుగంటి సతీష్, స్కానింగ్ చేసిన సంపెట అశోక్, స్కానింగ్ చేయడానికి సహకరించిన తుమ్మచర్ల అరుణ, పులి వీరభద్రరావు, పోలంపల్లి కల్పనను అరెస్ట్ చేసి కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలిలించారు. వారి నుంచి స్కానింగ్ మిషన్, ఇతర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో తుంగతుర్తి సీఐ నర్సింహారావు, ఎస్ఐ క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి ఖర్చు నేనే భరిస్తా

● లబ్ధిదారులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వీరేశం

● ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపిన తల్లీకుమారుడు



ఎమ్మెల్యేతో ఫోన్‌లో మాట్లాడుతున్న సోమయ్య

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కట్టంగూరు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఇంటి నిర్మాణానికి ఖర్చు తనే భరిస్తానని, తన సొంత ఖర్చులతో మీరు కోరుకున్న విధంగా నిర్మిస్తామని ఎమ్మెల్యే వీరేశం హామీ ఇచ్చారు. 'సర్కార్ దయతలిస్తే నిలువనీడ' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో బుధవారం ప్రచురితమైన కథనానికి నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం స్పందించారు. పత్రికలో కథనాన్ని చూసి కలిమెర గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డికి ఫోన్ చేసి లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారి సమస్యలు ఏమిటో వెంటనే తెలియజేయాలని ఆదేశించారు. సదరు నాయకుడు గ్రామానికి చెందిన మరికొంత మంది కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఎమ్మెల్యేతో ఫోన్‌లో మాట్లాడించారు. ఎమ్మెల్యే వీరేశం బాధితుడు వేములకొండ సోమయ్యతో ఫోన్‌లో మాట్లాడి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ప్రభుత్వం మీకు ఇళ్లు మంజూరు చేసిందని దాని నిర్మాణం కోసం ఆర్థికస్థోమత లేకున్నా నేను సహకరిస్తానని అన్నారు. సోమయ్య మాట్లాడుతూ మేము బతకడమే ఇబ్బందికరంగా ఉందని ప్రభుత్వం ఇచ్చిన ఇంటిని నిర్మించుకునే స్థాయి మాకు లేదని చెప్పారు. మరి ఏమి చేస్తే బాగుంటుందని వారిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. మాకు ఇందిరమ్మ ఇళ్లు ఏమీ వద్దని మేము ఇంటిని గోడల వరకు నిర్మించామని, దానిని రేకులు వేసుకుంటామని, మరుగుదొడ్డి నిర్మిస్తేచాలని ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ తన సొంత ఖర్చులతో మీరు కోరుకున్న విధంగా ఇంటి నిర్మాణం చేసి ఇస్తానని హామీ ఇచ్చారు. ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు దగ్గర ఉండి చూసుకోవాలని స్థానిక కాంగ్రెస్ నాయకులకు సూచించారు. తమ దీన గాథను ప్రచురించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'ఆంధ్రజ్యోతి'కి తల్లీకుమారులు కృతజ్ఞతలు తెలిపారు.

బీవెల్లెంల జడ్పీ హైస్కూల్‌లో అసెంబ్లీ ఎన్నికలు

● ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



విజేతలకు ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తున్న దృశ్యం, ఓటు వేస్తున్న విద్యార్థినులు



నార్కట్‌పల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణవెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 'స్కూల్ అసెంబ్లీ' ఎన్నికలు జరిగాయి. విద్యార్థులంతా ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. స్థానిక సంస్థలు, చట్టసభలకు ఏ విధంగానైతే ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహించి ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటుందో అదే పద్ధతిలో బ్యాలెట్ ద్వారా ఓటింగ్ నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ, తిరస్కరణ, గుర్తుల కేటాయింపు, ఓటింగ్ ప్రక్రియను పూర్తిగా ఎలక్షన్ కమిషన్ మాదిరిగానే నిర్వహించారు. మొత్తం 145మంది విద్యార్థులు (బాలబాలికలు) ఓటింగ్‌లో పాల్గొన్నారు. బాలుర నుంచి స్కూల్ ఎస్ఆర్ (స్కూల్ రిప్రజెంటేటివ్)గా పదవ తరగతి విద్యార్థి సోమగోని ప్రదీప్, బాలికల నుంచి చిరుమర్తి ప్రణీత ఎన్నికయ్యారు. అదేవిధంగా ప్రతీ క్లాస్‌కు ఒకరి చొప్పున 6 సీఆర్‌లను కూడా ఎన్నుకున్నారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘం యొక్క పనితీరు స్థానిక సంస్థలు, చట్టసభలకు ప్రజాప్రతినిధులను ఎన్నుకునే విధానంపై విద్యార్థుల్లో అవగాహన కోసమే ఈ విధానాన్ని అమలు చేసినట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియను సహ ఉపాధ్యాయుల సాయంతో నరేష్ అనే ఉపాధ్యాయుడు సమన్వయం చేశారు.

నీట్ పీజీ పరీక్షల్లో చందన ప్రతిభ



రచ్చ చందన

భువనగిరి టౌన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : మెడికల్ నీట్ పీజీ- 2025లో భువనగిరికి చెందిన డాక్టర్ రచ్చ చందన జాతీయస్థాయిలో ప్రతిభ చూపారు. మంగళవారం విడుదలైన నీట్ పీజీ అర్హత పరీక్ష ఫలితాలలో ఆమె జాతీయస్థాయిలో 5,707వ ర్యాంకు సాధించింది. నార్కట్‌పల్లిలోని కామినేని వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తిచేసిన ఆమె రెండో ప్రయత్నంలో మెరుగైన ర్యాంక్ సాధించింది. గైనకాలజిస్ట్‌గా మహిళలకు సేవలు అందించడం తన లక్ష్యమని ఆమె పేర్కొంటున్నారు. కాగా ఆమె సోదరి డాక్టర్ నిఖిల డర్మటాలజీ (చర్మవ్యాధులు) పీజీ తృతీయ సంవత్సరం చదువుతున్నది.

ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు

● మూత్ర విసర్జన చేస్తూ విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

● దిద్దుబాటు చర్యలు చేపట్టిన విద్యుత్ శాఖ అధికారులు



ఇనుప కంచె ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

సూర్యాపేట క్రైం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలో ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మూత్రవిసర్జన చేస్తూ ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటనపై అధికారులు స్పందించారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు ఇనుప విద్యుత్ అధికారులు కంచెను ఏర్పాటుచేశారు. సూర్యాపేట పట్టణంలోని నల్లాలబావి సెంటర్‌లో నివాసం ఉంటున్న దంతాల చక్రధర్‌రావు(56) ఈ నెల 19న వాణిజ్యభవన్ పక్కన ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మూత్ర విసర్జన చేస్తున్నాడు. ఆ సమయంలో చిరుజల్లులు కురుస్తుండటంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. బుధవారం ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఇనుప కంచెను ఏర్పాటుచేశారు. పట్టణంలో అనేక చోట్ల ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయని వాటికి కూడా ఇనుప కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

చెరువుకు మహర్దశ!

● నార్కట్‌పల్లి పెద్దచెరువు పేరు మార్పు

● 'వేణుగోపాలస్వామి చెరువు'గా నామకరణం?

● చెరువు మధ్యలో వేణుగోపాలస్వామి గుడి

● బోటులో వెళ్లి దర్శించుకునేలా నిర్మాణం

● అధికారులకు మంత్రి కోమటిరెడ్డి సూచన

● ప్రతిపాదనల తయారీల్లో ఐబీ అధికారులు



నార్కట్‌పల్లి పెద్ద చెరువు

నార్కట్‌పల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి పెద్ద చెరువుకు మహర్దశ పట్టనుంది. భవిష్యత్తులో ఓ ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వ పెద్దలు ఆలోచిస్తున్నారు. ఇందులో భాగంగానే ఇప్పటికే సుమారు రూ.30 కోట్లతో చెరువు సుందరీకరణ, ఆధునికీకరణకు ప్రతిపాదనలు తయారు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నల్లగొండ డివిజన్ నీటి పారుదల శాఖ అధికారులకు ఇటీవలే ఆదేశాలు ఇచ్చిన విషయం విదితమే. అయితే నార్కట్‌పల్లి పెద్ద చెరువును కేవలం సుందరీకరణ, ఆధునీకరణ చేయడంతోనే సరిపెట్టుకోకుండా పర్యాటక ప్రదేశంగా మార్చాలనే సంకల్పంతో తాజాగా కొత్త ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. నార్కట్‌పల్లి పెద్ద చెరువును ఇకపై 'వేణుగోపాలస్వామి చెరువు'గా పేరు మార్చాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ మేరకు ఇటీవల నల్లగొండలో తన నూతన క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవ సందర్భంగా రెవెన్యూ, ఐబీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో సంబంధిత అధికారులకు ఆయన సూచనప్రాయంగా చెప్పినట్లు సమాచారం.

ప్రతిపాదనలు తయారు చేస్తున్నాం

నార్కట్‌పల్లి పెద్ద చెరువు పేరును మార్చాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తమ శాఖ ఉన్నతాధికారులు సూచించారు. వారి ఆదేశాల మేరకు నార్కట్‌పల్లి పెద్ద చెరువు పేరును మార్చే ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. 'వేణుగోపాలస్వామి చెరువు'గా పేరు మార్చేలా కావాల్సిన ఉత్తర ప్రత్యుత్తరాల తయారీ ప్రతిపాదనలు తయారీ దశలో ఉన్నాయి.

- నవీన్, ఐబీ ఏఈ

చెరువు మధ్యలో ఆలయం

బీ.వెల్లెంల ఉదయ సముద్రం రిజర్వాయర్ నుంచి తాత్కాలిక కాల్వల ద్వారా నార్కట్‌పల్లి పెద్ద చెరువుకు ప్రస్తుతం నీటి రాక కొనసాగుతోంది. కాల్వల నిర్మాణం పూర్తయిన తర్వాత శాశ్వతంగా రిజర్వాయర్ నుంచి నీటి విడుదల కొనసాగి చెరువు ఎప్పుడూ నిండుగా ఉండనుంది. ఈ నేపథ్యంలో చెరువు మధ్యలో వేణుగోపాలస్వామి ఆలయాన్ని నిర్మించి సందర్శకులు, భక్తులు బోటులో వెళ్లి దర్శించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు రూ.4 కోట్ల అంచనాతో ఆకట్టుకునే గుడి నిర్మాణం చేపట్టాలని సూచించినట్లు సమాచారం. చెరువు చుట్టు కొలత మొత్తం 4.15 కి.మీలు ఉంది. మధ్యలో గుడి కడితే ఓ ప్రత్యేక ఆకర్షణగా ఉండనుందని, తద్వారా ఈ చెరువు పర్యాటకంగా అభివృద్ధి చెందనుంది. తద్వారా వ్యాపారపరంగా ఉపాధి వనరులు పెరుగుతాయని అమాత్యులు భావిస్తున్నట్లు సమాచారం.

'పేరు మార్పిడి'కి ప్రతిపాదనలు

మంత్రి కోమటిరెడ్డి సూచనల మేరకు నార్కట్‌పల్లి పెద్ద చెరువు పేరు మార్పు ప్రక్రియను ఐబీ అధికారులు ప్రారంభించినట్లు తెలిసింది. పేరు మార్పిడి జరగాలంటే తొలుత ఐబీ డివిజన్ డీఈఈ ద్వారా ఈఈకి అక్కడి నుంచి జిల్లా కలెక్టర్‌కు అప్పీలు చేసుకోవాలి. కలెక్టర్ ఆమోదం అనంతరం నల్లగొండ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాలతో నార్కట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలోని పహాణీ రికార్డుల్లో పేరు మార్పిడికి కావాల్సిన చర్యలు తీసుకోనున్నారు. యజమాని, అనుభవదారు కాలంలో నార్కట్‌పల్లి పెద్దచెరువు అనే పేరు స్థానంలో 'వేణుగోపాలస్వామి చెరువు'గా మార్చనున్నట్లు సమాచారం.

సాగర్‌కు భారీగా వరద

● ఎగువ నుంచి 4,85,872 క్యూసెక్కులు రాక

● 26 గేట్ల నుంచి కొనసాగుతున్న నీటి విడుదల



నాగార్జునసాగర్ 26 గేట్ల నుంచి దిగువకు విడుదల అవుతున్న నీరు

నాగార్జునసాగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి 4,85,472 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు)కాగా బుధవారం సాయంత్రానికి 583.70 అడుగులుగా (293.6854టీఎంసీలు) నమోదైంది. సాగర్ నుంచి కుడి కాలువ ద్వారా 8,023 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 6,022 క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,805 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400 క్యూసెక్కులు, 26 గేట్ల నుంచి 4,28,834 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 4,78,384 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా ఎగువనుంచి 4,85,872 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతోంది,

ప్రాజెక్టు అధికారులు హెచ్చరికలు జారీ

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద రాక 4 లక్షల పైచిలుకు వస్తుండడంతో దిగువ కృష్ణా పరీవాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజలు, మత్స్యకారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్టు అధికారులు హెచ్చరిక జారీ చేశారు, మత్స్యకారులు ఎవరూ నదిలోకి వేటకు వెళ్లవద్దని అలాగే పశువుల కాపరులు నదిలోకి తమ పశువులను దింపవద్దని, పశువుల కాపరులు నదిలో దిగవద్దని సూచించారు.

మూసీకి కొనసాగుతున్న వరద ఉధృతి

8 క్రస్టుగేట్లు ఎత్తి వరద నీటి విడుదల

కేతేపల్లి : హైదరాబాద్ నగరంతో పాటు ఎగువ మూసీ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు మూసీ రిజర్వాయర్‌కు వరద నీటిరాకడ కొనసాగుతుంది. ఎగువ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు 13రోజులుగా మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. మూసీకి బుధవారం 8059.56 క్యూసెక్కులుగా ఇన్‌ఫ్లో నమోదైంది. మరోవైపు ప్రాజెక్టు నీటిమట్టం 642.37 అడుగులకు పడిపోయింది. అయినా ఎగువ నుంచి వరద ఉధృతి కొనసాగే వీలున్న నేపథ్యంలో డ్యాం ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్టు 2, 3, 4, 5, 6, 7, నెంబరు క్రస్టుగేట్లను 2 అడుగులు, 10 నెంబరు క్రస్టుగేటును 1 అడుగు మొత్తం 8 క్రస్టుగేట్ల ద్వారా 9385.42 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ఆయకట్టుకు 117.09 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతుంది. 645 అడుగులు (4.46 టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల మూసీ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 642.37అడుగులు (3.78టీఎంసీలు)గా ఉంది.

అలుగుపోస్తున్న డిండి రిజర్వాయర్



అలుగు పోస్తున్న డిండి రిజర్వాయర్

డిండి : ఎగువన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కురుస్తున్న వర్షాలకు దుందుభివాగు వరద ప్రవాహంతో డిండి రిజర్వాయర్ నిండింది. ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 36అడుగులు(24.టీఎంసీలు) కాగా ఎగువ నుంచి వస్తున్న వరద కారణంగా రిజర్వాయర్ ఈనెల 14 నుంచి ఓవర్ ఫ్లో అవుతుంది. ఎగువ నుంచి 9,900 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నట్లు ప్రాజెక్టు జేఈ పరమేష్ బుధవారం తెలిపారు. స్పిల్‌వే, వియర్ నుంచి 9,900 క్యూసెక్కులు దిగువకు విడుదల అవుతుందని తెలిపారు. హెడ్ రెగ్యులేటర్లద్వారా 160 క్యూసెక్కులు ఆయకట్టుకు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత నెల 30న ప్రాజెక్టు నీటిని ఈ వానాకాలం వరిసాగుకు ఆయకట్టుకు విడుదల చేశారు. దీంతో ప్రాజెక్టు ఎడమకాలువ పరిధిలోని 12,500 ఎకరాలు, కుడికాలువ పరిధిలోని 300 ఎకరాలకు ఈ వానకాలం సాగునీరు అందుతుంది. గతేడాది వానాకాలం, యాసంగి రెండు సీజన్‌లు ప్రాజెక్టు ఆయకట్టు పూర్తిస్థాయిలో సాగులోకి రాగా ఈ వానాకాలం కూడ రిజర్వాయర్ నిండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

స్వాతంత్ర్య సమరయోధురాలు మృతి



వెంకమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

చివ్వెంల, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు బచ్చలి వెంకమ్మ (97) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహానికి సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి ఆ పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూమి, భుక్తి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో వెంకమ్మ చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. అప్పట్లో కమ్యూనిస్టు నాయకులు ఎవరైనా వస్తే వారికి భోజనాలు పెట్టి పంపేవారని అన్నారు. సూర్యాపేట, చుట్టుపక్కల ప్రాంతాల్లో జరిగిన అనేక పోరాటాలలో ఆమె పాల్గొన్నారని చెప్పారు. కమ్యూనిస్టులకు అండగా నిలబడి పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, ఇట్టమల్ల స్టాలిన్, బొప్పాని సులేమాన్, బచ్చలి కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

మూసీ గురుకుల భవనం పూర్తి చేయాలి

కేతేపల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మూసీ గురుకుల పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు నిర్వాహకులను కోరారు. బుధవారం మూసీ బీసీ బాలుర గురుకుల పాఠశాలలో పేరెంట్, టీచర్ మీటింగ్ (పీటీఎం) నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇరుకు గదులతో కూడిన పాఠశాలలో తమ పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఐదారేళ్ల క్రితం నిర్మాణ పనులు ప్రారంభమైనా నేటికీ పాఠశాల పక్కా భవన నిర్మాణ పనులను పూర్తి చేయడంలో తాత్సారం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ వంటిపాక సుధాకర్ మాట్లాడుతూ నూతన భవన నిర్మాణ పనుల్లో నెలకొన్న జాప్యాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించి, కలెక్టర్ వద్దకు రావాలని కోరారు. పాఠశాల విద్యార్థుల తాగునీటి అవసరాలకు ఎమ్మెల్యే వేముల వీరేశం ఆర్వో ప్లాంటు మంజూరు చేశారని తెలిపారు.



హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి

నల్లగొండ టౌన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ నెల 25వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న సత్యాగ్రహ దీక్ష కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ బీసీ బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉందన్నారు. అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగులో ఉండి మూడు నెలలు గడిచిపోయిందని అయితే ఆ బిల్లులను వారు తిరస్కరించడం గాని ఆమోదించడం గాని చేయలేదన్నారు. ఈనెల 25 ఎంపీ ఆర్. కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, కొంపల్లి రామన్న గౌడ్, మల్లికార్జున్, మహేష్, జితేందర్, శైలేందర్ ,సతీష్ , భాస్కర్ , మహేష్ యాదవ్, యాదగిరి యాదవ్, రాజు యాదవ్, భాస్కరాచారి, లక్ష్మణాచారి పాల్గొన్నారు .



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

నల్లమల అడవుల సంరక్షణకు చర్యలు



మొక్క నాటుతున్న అటవీశాఖ అదనపు వైస్ చైర్‌పర్సన్ సునీతాభగవత్

దేవరకొండ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): నల్లమల అడవుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అటవీశాఖ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అడిషనల్ వైస్ చైర్‌పర్సన్ సునీతాభగవత్ అన్నారు. నల్లగొండ జిల్లా చందంపేట మండలం కంబాలపల్లి, దేవరకొండ అటవీ శాఖ రేంజ్ పరిధిలోని నల్లమలను సందర్శించి మొక్కలు నాటి మాట్లాడారు. కంబాలపల్లి అటవీ రేంజ్ పరిధిలో 26,795 హెక్టార్లలో నల్లమల అటవీ ప్రాంతం విస్తరించి ఉందని, అటవీ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు చెక్‌డ్యామ్, నీటి తొట్లు ఏర్పాటు చేసి తాగు, సాగు నీరు అందిస్తున్నట్లు తెలిపారు. నల్లమలలో వన్యప్రాణులు, చిరుతలు, అటవీ జంతువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అటవీ సంరక్షణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఆమె వెంట అటవీశాఖ అధికారులు సునీల్, హిరామంత్, నల్లగొండ జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్, రంజిత్‌నాయక్, నాగార్జునసాగర్ అటవీ శాఖ అధికారి సంగీత, దేవరకొండ రేంజ్ అటవీశాఖ అధికారి హస్నీ, రాంమోహన్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

బుద్ధవనం ఓ అద్భుతం

● కొనియాడిన వియత్నాంకి చెందిన బౌద్ధాచార్యులు థామ్



బౌద్ధచార్యులు థామ్‌తో శివనాగిరెడ్డి

నాగార్జునసాగర్, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్‌లో 274 ఎకరాల్లో నిర్మించిన బుద్ధవనం ఒక అద్భుతం అని అమెరికాలోని హోస్టన్ నగరం వియత్నానికి చెందిన బౌద్ధాచార్యులు థామ్ కొనియడారని ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో ఈమని శివనాగిరెడ్డి తెలిపారు. శివనాగిరెడ్డి బుధవారం టెక్సాస్ రాష్ట్రంలో బుద్ధ విహారాన్ని, మూడంతస్తుల పగోడాను, 72 అడుగుల ఖ్యాన్ ఆమ్ బోధిత త్వాన్ని విగ్రహాన్ని సందర్శించారు. ప్రధాన బౌద్ధాచార్యులతో కలిసి కృష్ణా తీరం వెంట ఉన్న బౌద్ధ వారసత్వ కట్టడాలను, అమరావతి, నాగార్జునకొండ, హిల్‌కాలనీలో ఉన్న బుద్ధవనం గురించి వారికి వివరించారు. జలాశయం మధ్య లో ఉన్న నాగార్జునకొండను సందర్శించాలనుకుంటున్నట్లు థామ్ తెలిపారన్నారు. ఆచార్య నాగార్జునుడి రచనలను ఈ తరానికి తెలియజెప్పే కార్యక్రమాలను బుద్ధవనంలో ఏర్పాటు చేయాలని బౌద్ధాచార్యులు సూచించినట్లు చెప్పారు.

కెనడాకు ఏఈవో, విశ్రాంత ప్రధాన పూజారి

యాదగిరిగుట్ట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : కెనడాలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం నిర్వహించేందుకు దేవస్థానం నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం ఏఈవో గజ్వేల్లి రఘు, విశ్రాంత ప్రధాన పూజారి నల్లందీగల్ లక్ష్మీనరసింహచార్యులు కెనడాకు వెళ్లారు. ముందస్తుగా వీరి పేరునా వీసా అనుమతి లభించినందున వీరు బయలుదేరి వెళ్లారు. కాగా, మరో ముగ్గురికి పూజారులకు వీసా అనుమతి రాలేదు. వీసా అనుమతి రాగానే మరో ముగ్గురు పూజారులు వెళ్లనున్నట్లు డీఈవో దోర్బల భాస్కరశర్మ తెలిపారు.

పోలీసులకు దొరక్కుండా.. వాహనం వేగం పెంచి

● కానిస్టేబుల్‌ను ద్విచక్రవాహనంతో ఢీకొట్టిన యువకుడు

● పంతంగి టోల్‌ప్లాజా వద్ద ఘటన



కానిస్టేబుల్‌ను దాటి వేగంగా వెళ్తున్న యువకుడు

చౌటుప్పల్ రూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ఓ యువకుడు స్కూటీతో ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద మంగళవారం సాయంత్రం 6.30కు ట్రాఫిక్ సీఐ విజయ్‌మోహన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లోని కొత్తపేట ఎస్ఆర్ కాలనీకి చెందిన జాజుల విశాల్ (23) చిట్యాల నుంచి హైదరాబాద్‌కు స్కూటీపై బయలుదేరాడు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులను చూసి వాహనాన్ని అతివేగంతో నడుపుతూ ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆసిఫ్‌ను ఢీకొట్టాడు. కానిస్టేబుల్‌ను ఢీకొట్టిన అనంతరం ఆ యువకుడు కిందపడిపోయాడు. తీవ్ర గాయాలకు గురైన కానిస్టేబుల్ ఆసిఫ్‌ను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో ఆసిఫ్‌ను యశోద ఆస్పత్రికి తరలించారు. కానిస్టేబుల్ ఆసిఫ్‌కు మూడు చోట్ల కాలు విరిగింది. తలకు గాయాలయ్యాయి. యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని డ్రంకెన్ డ్రైవ్ పరీక్ష చేయగా మద్యం తీసుకోలేదని తేలింది. దీంతో పోలీసులు ఆ యువకుడి నుంచి రక్తన మూనాలను సేకరించారు. ప్రమాద దృశ్యాలు సీసీ ఫుటేజ్‌లో నమోదయ్యాయి. కానిస్టేబుల్ అంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

కళాభారతి భవన్ వెంటనే నిర్మించాలి

నల్లగొండరూరల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో కళాభారతి భవన్‌ను ప్రభుత్వం వెంటనే నిర్మించాలని ప్రజానాట్యమండలి నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవనంలో బుధవారం కారుపోతుల అంజన్న వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజానాట్యమండలి మాజీ జిల్లా నాయకులు పాలడుగు నాగార్జున, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

శాలిగౌరారం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారిణి డాక్టర్ శ్వేత, డాక్టర్ పాల్వాయి వెంకటేష్ అన్నారు. మండలంలోని ఆకారం గ్రామంలో బుధవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యబృందం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ దయామణి, గ్రామపంచాయతీ కార్యదర్శి కొండ ప్రవీణ్, ఎంఎల్‌హెచ్ పి.శ్వేత, ఏఎన్‌ఎంలు సుమతి, సునీత పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఆరోగ్య ఉపకేంద్రం

- భవనం పూర్తికి రూ.8లక్షలు కావాలట..!
- ప్రతిపాదనలు పంపిన పీఆర్ అధికారులు
- రెండేళ్లయినా మంజూరు కాని నిధులు

నార్కట్‌పల్లి, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండల కేంద్రంలో సబ్‌సెంటర్ (ఆరోగ్య ఉపకేంద్రం) భవనం నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచాయి. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు. 2023లో జూన్ 14వ తేదీన అప్పటి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఈ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సుమారు రూ.26లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు మొదలు పెట్టారు. ఇందుకు గాను పార్ట్-ఏ కింద మొదటి విడత రూ.20లక్షలు మంజూరయ్యాయి. పార్ట్-బీ కింద మరో రూ.6లక్షలు మంజూరు కావాల్సి ఉంది. దీంతో భవన నిర్మాణ పనులు పొందిన కాంట్రాక్టర్ పార్ట్-ఏ మొదటి ద ఫా కింద మంజూరైన నిధుల మేరకు భవన నిర్మాణ పనులను చేపట్టారు. ఇందులో భాగంగా హాల్, డాక్టర్, నర్సు రూం, ప్రసూతి గదిలను నిర్మించారు.



నార్కట్‌పల్లిలో అసంపూర్తిగా ఉన్న సబ్‌సెంటర్ భవనం

పార్ట్-బీ నిధులు విడుదలైతేనే

భవన నిర్మాణం పూర్తికావాలంటే పార్ట్-బీ నిధులు రూ.6 లక్షలు వి డుదల కావాల్సి ఉంది. ఈ నిధులు విడుదలైతే తప్ప భవనానికి దర్వాజలు, కిటికీలు, ప్లాస్టరింగ్, ఎలక్ట్రిఫికేషన్, శానిటేషన్, పెయింటింగ్ చే యాల్సి ఉంది. వీటిని చేపట్టాలంటే ఈ నిధులు మంజూరు కావాలి. కా నీ ఏడాదిగా నిధులు మంజూరు కాకపోవడంతో సబ్ సెంటర్ భవనం అసంపూర్తిగా మారింది. ఫలితంగా కిటికీలు బిగించని భవనం లోపలికి కొందరు ఆకతాయిలు దూకి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు.

భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలి



అసంపూర్తిగా ఉన్న భవనాన్ని త్వరితగతిన పూర్తిచేయాలి. ఆరో గ్య కేంద్రం సేవలు ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలి. భవనం పూర్తి ఆలస్యమైనా కొద్దీ అంచనా నిధులు కూడా పెరుగుతాయి. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాలి.

\- నడింపల్లి నరేష్, స్థానికుడు

రూ.8లక్షలకు ప్రతిపాదనలు పంపాం

నార్కట్‌పల్లిలో సత్రం బడి వద్ద అసంపూర్తిగా నిలిచిన సబ్ సెంటర్ భవనం నిర్మాణ పనులు పూర్తి చేయడానికి కావాల్సిన రూ.8లక్షల నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. భవనానికి కిటికీలు, ప్లాస్టరింగ్, శానిటేషన్, విద్యుదీకరణ, ఫ్లోరింగ్ పనులు చేయాల్సి ఉంది. నిధులు విడుదలైన వెంటనే పనులు ప్రారంభించి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటాం.

\- భరత్‌చంద్ర, పీఆర్ ఏఈ, నార్కట్‌పల్లి

చెరువులు ఆక్రమిస్తే కఠినచర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే సామేలు



మాదారం నీలకుంట చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సామేలు

శాలిగౌరారం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో చెరువులను, కుంటల ను ఆక్రమించినా, కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేలు అధికారులు ఆదేశించారు. శాలిగౌరారం మండల పరిధిలోని మాదారం, పెర్కకొండారం గ్రామ రెవెన్యూ పరిధిలోని నీలకుంట చెరువు ఆక్రమణకు గురైందన్న సమాచారం మేరకు బుధవారం ఎమ్మెల్యే సామేలు అధికారులతో కలిసి పరిశీలించా రు. చెరువును కబ్జాపై పూర్తి స్థాయిలో విచారణ చేసి కబ్జా చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు.

అమృత్ పనుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

- ప్రజారోగ్య శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఈ వెంకటేశ్వర్లు

రామగిరి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): అమృత్ స్కీం పనుల నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదని ప్రజారోగ్యశాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కందుకూరి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న మంచినీటి సరఫరా, యూజీడీ వంటి పనులపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాల్సిందిగా సూచించారు. అంతేకానీ పనుల నిర్వహణలో జాప్యం చేయవద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ లు రమాదేవి, మనోరమ, కామేశ్వరి, అనిత, ఏఈలు సురేష్, లోకేష్, గౌతమ్, నాగప్రసాద్, సాయి తేజ, కేఎన్‌ఆర్ సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

భూభారతి అర్జీలను పరిష్కరించాలి

మర్రిగూడ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి):భూభారతి సమావేశాల్లో రైతులు అందజేసిన భూ సమస్యలపై చేసుకున్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం రైతులు నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వం నిర్వహించిన భూభారతి కార్యక్రమంలో మండలంలోని రైతులు అధికసంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. 2020లో ఆన్‌లైన్ చేసుకున్న వారికి పట్టాలు ఇస్తామనడం సరికాదని పేర్కొన్నారు. అధికారులు రైతులకు న్యాయం జరిగే విధంగా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. రికార్డుల్లో రైతుల పేర్లను, అదేవిధంగా తప్పుఒప్పులను సవరించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, కొట్టం యాదయ్య, రాఘవేంద్ర, రామలింగ చారి, వెంకటయ్య, కృష్ణ నరసింహ, రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

శాలిగౌరారం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): అకాల వర్షాల కారణంగా వరి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం, అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. శాలిగౌరారంలోని సీపీఎం కార్యాల యంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాల మూలంగా చెరువులు అలుగు పోసి వేలాది ఎకరాల్లో వరి పంట పొలాలు నీట మునిగాయన్నారు. అన్నివర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్‌ను ము ట్టడించనున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, నాయకులు యర్ర రమేష్, కల్లూరి లింగయ్య, మక్క బుచ్చి రాములు, డెంకల లింగయ్య, కారింగుల వెంకన్న, ఇస్మాయిల్, అంజి, అవనిజ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

యూరియా ఏదయా!

(5వ పేజీ తరువాయి)

చేసుకున్నట్టు సమాచారం.

అవసరానికి మించి వినియోగం

రైతులు అవసరానికి మించి పత్తి, వరికి యూరియాను వినియోగిస్తున్నట్టు వ్యవసాయశాఖతో పాటు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. వరి నాట్లు మొదలు కోతలు వచ్చే సరికి ప్రతీ ఎకరాకు 100కిలోలకు పైగా వినియోగిస్తున్నారని, ఇది సాధారణ వినియోగం కంటే 30కిలోలు అదనమని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎకరాకు 65కిలోల యూరియా వాడాల్సి ఉండగా, 100కిలోలను వినియోగిస్తుండటంతో భూసారం దెబ్బతినే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. యూరియా అధికంగా వినియోగిస్తేనే దిగుబడి అధికంగా ఉంటుందని రైతులు భావిస్తుండటం వల్లే ఎరువుల వినియోగం పెరిగి కొరత ఏర్పడుతోందని వ్యవసాయశాఖ పేర్కొంటోంది. పంటల సాగులో యూరియా అధిక వినియోగంతో ముప్పు ఏర్పడుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం స్పష్టం చేస్తున్నాయి. యూరియాకు బదులు సహజ ఎరువులతో పాటు కాంప్లెక్స్ ఎరువులు వినియోగించాలని అధికారులు సూచిస్తున్నారు. పశుగణన గణనీయంగా పడిపోవడంతో యాంత్రీకరణతో ఆధునిక వ్యవసాయం చేయడం వల్ల పశువుల ఎరువు కనుమరుగై పోయింది. దీంతో యూరియా వినియోగం అధికమైంది. వరి, పత్తి పంటలు ఏపుగా పెరిగేందుకు తక్కువ ధరకే రూ.266కే బస్తా యూరియా లభిస్తుండటంతో వినియోగం ఎక్కువైంది. కేంద్ర ప్రభుత్వం కర్నాటక, గుజరాత్ రాష్ట్రాల నుంచి 50వేల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణకు కేటాయించింది. అందులో నల్లగొండ జిల్లాకు 4వేల మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం ఉంది. రెండున్నర నెలలుగా యూరియా సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకున్నా, తాజాగా సమస్య ఏర్పడంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు

- పి.శ్రవణ్‌కుమార్, జేడీఏ

జిల్లాలో యూరియా కొరత లేదు. బుధవారం 1,000 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. ఈ నెల 21న మరో 2వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తుంది. నెలాఖరు నాటికి 4వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుంది. యూరియాను అవసరం మేరకు వినియోగించాలి. అధికంగా యూరియా వేయడం వల్ల భూసారం తగ్గుతుంది. కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఎరువుల నిల్వలను సమీక్షిస్తున్నాం. రైతులకు ఇబ్బంది లేకుండా పర్యవేక్షిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నాం.

ఐటీకి పునాదులు వేసిన ఘనత రాజీవ్‌దే

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి



రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గుమ్ముల మోహన్‌రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌గౌడ్

నల్లగొండటౌన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): భారత దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందని మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. భారత మాజీ ప్రధాని, దివంగత నాయకుడు రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఆయన మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశానికి ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చి నవభారత నిర్మాణానికి నాంది పలికారని అన్నారు. అదేవిధంగా వాణిజ్య రంగాన్ని ఎంతో మెరుగుపరచారని పేర్కొన్నారు. సుస్థిరపాలన కొనసాగించి పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేశాడని అన్నారు. చిన్న వయసులోనే ప్రధానిగా రాజీవ్‌గాంధీ దేశానికి ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. రాజీవ్‌గాంధీ ఆశయాలను రాహుల్‌గాంధీ కొనసాగిస్తున్నాడని, ఓట్ల చోరీపై పోరాటాలు చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు పోతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులంతా గెలుపొందే విధంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు దుబ్బ రూప, మాజీ కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, మందడి శ్రీనివాస్ రెడ్డి, బొజ్జ శంకర్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, ఎండీ ఇంతియాజ్, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, కంచర్ల కుంట్ల వెంకట్‌రెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, ఇటికాల శ్రీనివాస్, దుబ్బ అశోక్ సుందర్, కంచర్ల ఆనంద్‌రెడ్డి, జహంగీర్ బాబా, వంగాల అనిల్‌రెడ్డి, జయకుమార్, వెంకన్నగౌడ్, రమేష్‌యాదవ్, సుజాత, సరస్వతి, రుద్రమ్మ, గోపాల్, సతీష్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే రోడ్ల అభివృద్ధి : కూసుకుంట్ల



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మర్రిగూడ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో, తను ఎమ్మెల్యేగా ఉన్నపుడే రోడ్లు అభివృద్ధి చేశానని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని వట్టిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్ల రహదారులు బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి చెందాయన్నారు. మండలంలోని వట్టిపల్లి నుంచి బట్లపల్లికి రోడ్డు వేయడానికి నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు రోడ్డు నిర్మాణం పనుల్లో అతీగతీ లేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి రోడ్ల అభివృద్ధిపై ధ్యాస లేదని విమర్శించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటకూర శంకర్, నాయకులు బస్సు రామకృష్ణ, రామిడి వెంకట రమణా రెడ్డి, మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ దంటు జగన్, బూరుగు నాగరాజు, అచ్చిని బీరప్ప, మహేష్, యాదగిరి, శ్రీరాములు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు 18 వేల వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి లింగస్వామి



డాక్టర్ రామకృష్ణకు వినతి పత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

కనగల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం అందించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఆశావర్కర్లు కనగల్ పీహెచ్‌సీ డాక్టర్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ గత సమ్మె సందర్భంగా ఉన్నతాధికారులు ఆశాలకు ఇచ్చిన హామీలతో పాటు, కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలనూ అమలు చేయాలన్నారు. ఆశా వర్కర్లకు ఉద్యోగభద్రత, ప్రమోషన్లు, సెలవులు, రూ.50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆగస్టు 25వ తేదీన డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట, సెప్టెంబరు 1న కమిషనర్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు కట్ట స్వర్ణ, హేమలత, జీవనజ్యోతి, మహేశ్వరి పాల్గొన్నారు.

సమస్యలపై సంఘటితంగా పోరాటం చేయాలి

మర్రిగూడ: ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం సంఘటితంగా పోరాటం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. మండలకేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐక్యత పోరాటం ఉన్నప్పుడే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. అనంతరం ఆశ వర్కర్ల మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలు భాగ్యమ్మ, కార్యదర్శి వసంత, కోశాధికారి ఏరుకుల పద్మ, పలువురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు పందుల పద్మ, దినపల్లి అరుణ, శోభ, యాదమ్మ, సునీత, నాయకుడు రామలింగచారి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాధిత గీత కార్మికుడికి ఆర్థిక సాయం

కనగల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జీఎడవల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు మాదగోని సత్తయ్య జూలైలో తాటిచెట్టు పైనుంచి పడి గాయాలకు గురైయ్యాడు. ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటూ మందులు వాడుతూ కోలుకుంటున్నాడు. సత్తయ్య ఆర్థిక పరిస్థితి బాగలేదన్న విషయం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్టు సభ్యులు బల్గూరి వెంకన్న, నాతి గణేష్, బాల్నే రామచంద్రుడు బాధితుడిని బుధవారం ఇంటి వద్ద కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం అతడి బ్యాంకు ఖాతాలో రూ.10వేలు వేశారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు గౌని బిక్షం, కొరివి లింగయ్య, వెంకన్న, వెంకటేశం, కృష్ణయ్య, రాములు, నరేష్ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

కేతేపల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పోలీస్‌శాఖ రూపొందించిన ప్రత్యేక పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి అనుమతులు పొందాలని ఎస్‌ఐ యు.సతీష్ వర్మ సూచించారు. గ్రామాల్లో గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసే వారు విధిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి అనుమతులు పొందాలన్నారు. గణేష్ మండపాల్లో నిలిపే ప్రతీ విగ్రహానికి ఆన్‌లైన్ అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. గణేష్ మండపాల్లో వినాయక విగ్రహాలు ప్రతిష్ట, నవరాత్రుల తర్వాత నిమజ్జనాల సందర్భంగా డీజేలు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు లేవన్నారు. నిబంధనలకు అతిక్రమించి వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ సతీష్‌వర్మ హెచ్చరించారు.

రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచిపేరు తీసుకురావాలి



ఫొటో జర్నలిస్టులకు సన్మానిస్తున్న ప్రెస్ క్లబ్ నాయకులు

నల్లగొండటౌన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికైన ఫొటో జర్నలిస్టులు భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ అవార్డులు సాధించి నల్లగొండ జిల్లాను రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలపాలని జర్నలిస్టు యూనియన్ టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ మాట్లాడుతూ అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న ఫొటో జర్నలిస్టులు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్, కారింగు శ్రీనివాస్, వెంకన్న, కంది భజరంగ్ ప్రసాద్, చిలుముల నరేందర్‌లను నల్లగొండ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ మాట్లాడుతూ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో జిల్లా నుంచి ఆరుగురు ఫొటో జర్నలిస్టులు ఎంపికపై అవార్డు స్వీకరించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పులిమామిడి మహేందర్‌రెడ్డి, కార్యదర్శి గాదె రమేష్, నాయకులు దండంపల్లి రవికుమార్, శేషరాజుపల్లి వీరస్వామి, సల్వాది జానయ్య, ప్రచార కార్యదర్శి ఉబ్బని సైదులు, జర్నలిస్టులు నీలకంఠం మధు, కత్తుల యాదగిరి, కత్తుల యశ్వంత్, హరి తదితరులు పాల్గొన్నారు.

నర్రా ప్రవీణ్‌రెడ్డికి ఓయూ డాక్టరేట్



గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న నర్రా ప్రవీణ్‌రెడ్డి

నార్కట్‌పల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన యువకవి, నవలా రచయిత అధ్యాపకుడు నర్రా ప్రవీణ్‌రెడ్డికి ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ సమక్షంలో ఇస్రో చైర్మన్ వి.నారాయణన్, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.కుమార్ పీహెచ్‌డీ పట్టాను అందజేశారు. డాక్టర్ రఘు పర్యవేక్షణలో తెలుగు శాఖలో సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకు గాను ప్రవీణ్‌రెడ్డిని ఓయూ డాక్టరేట్‌కు ఎంపిక చేసింది. పిన్న వయసులోనే ప్రముఖ విశ్వవిద్యాలయం ఓయూ గౌరవ డాక్టరేట్ అందుకున్న ప్రవీణ్‌రెడ్డిని పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అభినందించారు. జేఆర్‌ఎఫ్ సాధించిన అనతికాలంలోనే అంచెలంచెలుగా ఎదుగుతూ తెలంగాణలో యువ రచయితగా ఉత్తమ పరిశోధకుడిగా ప్రవీణ్‌రెడ్డి ఎదిగాడని ప్రశంసించారు. తెలంగాణ సాహితీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుకుడాల గోవర్ధన్, మహ్మద్ హుసేనా, ఏభూషి నరసింహలతో పాటు మేడి శ్రీనివాస్, నర్రా శేఖర్‌రెడ్డి, నీలం సంపత్, బోడ శంకర్, బిక్షపతి అభినందనలు తెలిపారు.

మద్యం దుకాణాల లైసెన్స్ ఫీజు పెంపు

(5వ పేజీ తరువాయి)

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 15,266 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు ఫీజుల కింద ప్రభుత్వానికి రూ.305.32కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. నల్లగొండ జిల్లాలో 155 మద్యం దుకాణాలకు 7,047 దరఖాస్తులు, యాదాద్రి జిల్లాలో 82 మద్యం దుకాణాలకు 3,969 దరఖాస్తులు, సూర్యాపేట జిల్లాలో 99 మద్యం దుకాణాలకు 4,250 దరఖాస్తులు వచ్చాయి. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలు ఏపీ రాష్ట్ర సరిహద్దులో ఉండటంతో మద్యం వ్యాపారులు ఆ ప్రాంతం నుంచి వచ్చి ఈ సారి దరఖాస్తు చేసే అవకాశం ఉంది. గతం కంటే దరఖాస్తు ఫీజు రూపంలో ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరనుంది.

ఆరు స్లాబ్‌ల ద్వారా లైసెన్స్ జారీ

మద్యం దుకాణాలను ఆరు స్లాబ్‌ల ద్వారా కేటాయింపు చేయనున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5వేల వరకు జనాభా ఉన్న ప్రాంతంలో ఎక్సైజ్ ట్యాక్స్ రూ.50లక్షలు ఉంటుంది. 5వేల-50వేలు జనాభా ఉన్న ప్రాంతంలో మద్యం దుకాణం కేటాయింపునకు రూ.55లక్షల ట్యాక్స్, 50వేల-లక్ష జనాభా ఉన్న ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటుకు రూ.60లక్షల ట్యాక్స్, లక్ష-5లక్షల జనాభా ఉన్న ప్రాంతంలో రూ.65 లక్షల ట్యాక్స్, 5-20లక్షల జనాభా ఉన్న ప్రాంతంలో రూ.85లక్షల ట్యాక్స్, 20లక్షలకు పైగా జనాభా ఉన్న ప్రాంతంలో రూ.1.10కోటి ట్యాక్స్ ఉంటుంది. ఈ లైసెన్స్ ఫీజును ఆరు విడతల్లో చెల్లించే అవకాశం వ్యాపారులకు ఉంటుంది. గతంలో అత్యధికంగా మద్యం వ్యాపారులు మహిళల పేరుతో దరఖాస్తులను కొనుగోలు చేసి దాఖలు చేశారు. ఈసారి కూడా మహిళలు పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. చాలా మంది దరఖాస్తుదారులు స్నేహితులు, వ్యాపారులతో కలిసి దరఖాస్తు చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దరఖాస్తుల ఫీజు పెరగడంతో మద్యం వ్యాపారులు ఇతరులతో కలిసి డబ్బు సమకూర్చుకొని రంగంలోకి దిగనున్నారు. గతంలో చాలా మంది బృందాలుగా ఏర్పడి 10 నుంచి 20 దుకాణాల వరకు దాఖలు చేసిన సందర్భాలు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం నోటిఫికేషన్ విడుదలైనందున ఈ సంవత్సరం అదనంగా కొత్త దుకాణాల అనుమతి లేదని తెలుస్తోంది. పాత దుకాణాల సంఖ్య ఆధారంగానే షెడ్యూల్ విడుదల చేయనున్నారు. సాధారణంగా ఉన్న దుకాణాల కంటే కొత్త దుకాణాలు పెరగాలంటే జనాభా లెక్కలు రావాల్సి ఉంటుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం సగటున ప్రతీ 5వేల మందికి ఒక మద్యం దుకాణం చొప్పున గతంలో మాదిరిగానే ప్రస్తుతమూ అదే ప్రకారం మద్యం దుకాణాలు కేటాయించనున్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేసిన గ్రామస్థులు

నార్కట్‌పల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): రెండు మూడు రోజులుగా కురిసిన వర్షాలకు రోడ్డు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో నక్కలపల్లి గ్రామానికి చెందిన యువకులు ఈ సమస్యపై స్పందించి స్వచ్ఛందంగా శ్రమదానంతో తాటిమొద్దులు రాళ్లతో రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేసి రాకపోకలు సాగే విధంగా చేశారు. నార్కట్‌పల్లి మండలంలోని తొండ్లాయి నుంచి నక్కలపల్లి వరకు బీటీ రోడ్డును వేశారు. కానీ మధ్యలో ఓ చోట రైతుల అభ్యంతరంతో వెంటెడ్ కల్వర్టు నిర్మాణం చేపట్టలేదు. దీంతో కురుస్తున్న వర్షాలకు వరద నీరు ప్రవహించి కల్వర్టు కోతకు గురై పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో బీఆర్‌ఎస్ మండల ప్రచార కార్యదర్శి భాషపాక రవికుమార్, చిల్ల బిక్షం, శ్రీపతి చరణ్, చిలుకూరి బన్నీ భాషపాక గణేశ్, డెంకల శివ గణేశ్ తదితరులు కలిసి తాటిమొద్దులు వేసి రాళ్లను పేర్చి రాకపోకలు చేసేలా తాత్కాలిక ఏర్పాట్లు చేశారు.

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
ప్రాజెక్టుల నీటిమట్టం	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	583.70 (293.6854)	4,85,872	4,78,384
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.37 (3.78)	8,059	9,561
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	165.35 (32.0877)	4,32,639	4,62,845

చికెన్ ధరలు	లైవ్ : రూ.125	డ్రెస్ : రూ.190	స్కిన్‌లెస్ : రూ.220

యూరియా ఏదయా!



తిప్పర్తి మండల కేంద్రంలో యూరియా కోసం బారులుదీరిన రైతులు

- తిప్పర్తిలో బారులు తీరిన రైతులు
- అప్రమత్తమైన యంత్రాంగం
- కొరత లేదంటున్న అధికారులు
- జిల్లాకు చేరిన 1,000 మెట్రిక్ టన్నుల యూరియా
- అవసరానికి మించి వినియోగమే కారణమని అభిప్రాయం
- నెలాఖరులోగా మరో 4వేల మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం

నల్లగొండ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పత్తి, వరికి యూరియా అవసరం పెరిగింది. భారీ వర్షాలు లేకున్నా, ముసురుతో కూడిన వర్షం కురుస్తుండటంతో యూరియా వినియోగం పెరిగింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 50వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో జిల్లాకు వారం రోజుల్లో మరో 4వేల మెట్రిక్ టన్నులు రానున్నట్లు అధికారులు చెబుతున్నారు. కాగా, బుధవారం తెల్లవారుజాము 3గంటల నుంచే తిప్పర్తి పీఏసీఎస్ వద్ద రైతులు యూరియా కోసం బారులు తీరారు.

జిల్లా వ్యాప్తంగా 5.57లక్షల ఎకరాల్లో పత్తి, 3.50లక్షల ఎకరాల్లో వరిసాగైంది. మరో 1.5 లక్షల ఎకరాల్లో వరినాట్లు ఈ నెలాఖరులోగా పూర్తికానున్నాయి. జూన్ నుంచి సెప్టెంబరు వరకు అంటే వానాకాలానికి సంబంధించి ఈ నాలుగు నెలలకు జిల్లాకు 70వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటికే 45వేల మెట్రిక్ టన్నులను రైతులు కొనుగోలు చేశారు. తిప్పర్తిలో రైతులు బారులు తీరడంతో జిల్లా ఉన్నతాధికారులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తమై ఎరువులను దిగుమతి చేయించారు. ఈ నెల 19న జిల్లాకు 1,000మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి అయ్యింది. 21న జిల్లాకు మరో 2వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుండగా, ఈనెలాఖరులోగా మరో 4వేల మెట్రిక్ టన్నులను దిగుమతికి వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేస్తోంది. నాగార్జునసాగర్ ఎడమకాల్వకు నీటి విడుదల జరగడంతో ఆయకట్టులో ముమ్మరంగా నాట్లు వేస్తున్నారు. అయితే ఆయకట్టు రైతులు జూలై మాసంలోనే పెద్ద మొత్తంలో యూరియాను కొనుగోలు చేసి నిల్వ

మిగతా 8వ పేజీలో...

కొరత లేదు : కలెక్టర్

మిర్యాలగూడ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. ఈ నెల 19న రాత్రి జిల్లాకు 510 టన్నుల యూరియా వచ్చిందని, దీన్ని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కేటాయించామన్నారు. రెవెన్యూ, పోలీస్, వ్యవసాయశాఖల అధికారులు సమన్వయంతో యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు లేకుండా చూడాలన్నారు. పెద్ద రైతులు అనవసరంగా యూరియాను నిల్వ చేసుకోకూడదని సూచించారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలో 19,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటి వరకు 14,000 మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని కలెక్టర్‌కు జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్ వివరించారు. వాడపల్లి చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించి యూరియా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్‌ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎరువుల గోదాములను తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివా‌స్‌ను ఆదేశించారు. తహసీల్దార్లు సైతం తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో ఎరువులు ఉండేలా చూడాలన్నారు. అదేవిధంగా రిటైల్ షాపులకు వచ్చిన యూరియా సక్రమంగా పంపిణీ అయ్యేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



మద్యం దుకాణాల లైసెన్స్

ఫీజు పెంపు

- నవంబరుతో ముగుస్తున్న ప్రస్తుత లైసెన్స్ గడువు
- దరఖాస్తు ఫీజు రూ.3లక్షలకు పెంపు
- ఉమ్మడి జిల్లాలో 336 మద్యం దుకాణాలు

నల్లగొండ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాల నూతన లైసెన్స్‌ల జారీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఖజానాకు భారీగా డబ్బు సమకూర్చేందుకు దరఖాస్తు ఫీజును రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచుతూ నిర్ణయించింది. 2025-27 సంవత్సరానికి సంబంధించి రెండేళ్ల కోసం లైసెన్స్ జారీ చేయనున్నారు. అదేవిధంగా మద్యం దుకాణాల కేటాయింపును రిజర్వేషన్లను కూడా ప్రకటించింది. గౌడలకు 15శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 5శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనుంది. ఆరు స్లాబ్‌ల ద్వారా లైసెన్స్‌లు ఎక్సైజ్‌శాఖ జారీ చేయనుంది.

జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం మద్యం దుకాణాల లైసెన్స్‌లను ఆరు స్లాబ్‌ల ఆధారంగా కేటాయింపు చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్ గడువు ఈ ఏడాది నవంబరుతో ముగుస్తుంది. డిసెంబరు 1 నుంచి 2027 నవంబరు 30వ తేదీ వరకు మద్యం దుకాణాల కోసం కొత్త లైసెన్స్‌లు జారీ చేస్తారు. దుకాణాలను లాటరీ ద్వారా ఎక్సైజ్‌శాఖ ఎంపిక చేస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మొత్తం 336 మద్యం దుకాణాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 155, యాదాద్రి జిల్లాలో 82, సూర్యాపేట జిల్లాలో 99 మద్యం దుకాణాలు ఉన్నాయి. లైసెన్స్ కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి లాటరీలో దుకాణం దక్కకపోతే డిపాజిట్‌ను తిరిగి చెల్లించరు. లైసెన్స్‌ల జారీతో ఈసారి ప్రభుత్వానికి భారీగా ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

గతంలో 15,266 దరఖాస్తులు

మద్యం దుకాణాలకు 2023లో నిర్వహించిన టెండర్లకు

మిగతా 8వ పేజీలో...

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్



దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

దేవరకొండ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న రూ.8500కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆర్డీవో రమణారెడ్డికి వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నాలుగేళ్లుగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, లేదంటే బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చొల్లేటి భాస్కరచారి, వరికుప్పల శ్రీను, పున్న వెంకటేష్, శ్యాంసన్, బుర్రి వెంకన్న, ఖాదర్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలి

రెడ్డి జాగృతి సంఘు నాయకులు



ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

నల్లగొండ టౌన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్‌తోపాటు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి జాగృతి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, అగ్రవర్ణాలనే పేరు కారణంగా ఆర్థికంగా బలహీన వర్గంగా జీవిస్తున్నవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. ఈ నిరసనకు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి, వ్యవస్థాపక సభ్యుడు నీరుడు దయాకర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలుగుబెల్లి రాంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గాదె సైదిరెడ్డి, కోట్ల అశోక్‌రెడ్డి, మైలా మురళీధర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోరెడ్డి కవిత, వర్కింగ్ ప్రెసిడెంట్ మేక సోమిరెడ్డి, మెండు శ్రీకాంత్‌రెడ్డి, పెంజర్ల మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్శన్‌గౌడ్

నల్లగొండ టౌన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగమొల్ల దర్శన్‌గౌడ్ డిమాండ్ చేశారు. సెప్టెంబరు 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న సీపీఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభ పోస్టర్‌ను బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌తోపాటు ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల(డైట్)లు, ప్రభుత్వ డైట్ కళాశాలలో ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగులకు భద్రత లేని సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం ఆత్మగౌరవంతో జీవించాలని కోరుతూ సెప్టెంబరు 1న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్ మాట్లాడుతూ, సీపీఎస్ విధానంతో ఉద్యోగ విరమణ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్, హెల్త్‌కార్డులు లేక ఆర్థిక, అనారోగ్య సమస్యలతో మానసిక ఆందోళన చెందుతున్నారన్నారు. ఉద్యోగుల సంక్షేమం ప్రభుత్వాల బాధ్యతని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శిరందాసు, కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలి : కలెక్టర్

హాలియా, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల వైద్యులు వారి పరిధిలోని పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం హాలియాలోని 30 పడకల ఆస్పత్రిని ఆమె తనిఖీ చేశారు. ఆస్పత్రి నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఓపీ, ఏఎన్‌సీ, మందులు, ఇతర రిజిస్టర్లను పరిశీలించారు. టైఫాయిడ్ కేసులు ఎక్కువగా వస్తున్నాయని, అందుకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు వారి పరిధిలోని వసతి గృహాలను, పాఠశాలలను తప్పనిసరిగా సందర్శించి విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. 30 పడకల ఆస్పత్రి నిర్మాణం చివరి దశకు చేరిందని, ఇక్కడ పని చేసేందుకు అవసరమైన వైద్యుల విషయంలో దృష్టి సారించాలని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ మాతృనాయక్‌ను ఆదేశించారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిప్యూటీ డీఎంహెచ్‌వో రవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణా, తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీవో సుజాత, ఆర్ఐ నవీన్, ఉన్నారు.



హాలియా ఆస్పత్రిలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నాణ్యమైన ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

(ఆంధ్రజ్యోతి, తిప్పర్తి): వచ్చే సీజన్‌లో రైతుల నుంచి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవిని ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్‌యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ ధాన్యం శుభ్రం చేసే యంత్రం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యంత్రం పనితీరు బాగుందని, యంత్రం 3గంటలు పనిచేస్తే అయ్యే ఖర్చు, పని విధానంపై పూర్తిగా వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎవ్వరూ ఎక్కువ మొత్తంలో యూరియా నిల్వ చేసుకోవద్దని సూచించారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, అధికారులు వెంకటేశం, హరీష్, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పాశం సంపత్‌రెడ్డి, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

వెంటనే యూరియా సరఫరా చేయాలి



నల్లగొండలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగార్జున

నల్లగొండ రూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పంటలు సాగు చేసే సమయంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే యూరియాను సరఫరా చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని డీవీకే రోడ్డు సమీపంలోని ఓ ఎరువుల దుకాణం వద్ద సీపీఎం నాయకులు రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతులు పనులు వదులుకొని యూరియా కోసం రాత్రి నుంచి దుకాణం ఎదుట పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా సరఫరా చేయలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు రాజ్యమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం వద్ద సాగు వివరాలు, రైతుల గణాంకాలు ఉన్నా ఎరువులు సరఫరా చేయకపోవడం దుర్మార్గమన్నారు. రైతుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి కనీస అవగాహన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే యూరియా సరఫరా చేసి రైతుల ఇబ్బందులు తీర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొండ అనురాధ, నరవరా సైదులు, కొండా వెంకన్న, మానుపాటి ఎల్లయ్య, పాల్గొన్నారు.

క్యాంప్ కార్యాలయంగా మార్చడం సిగ్గుచేటు



కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ టౌన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంగా మార్చుకోవడం సిగ్గుచేటని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయంగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం బీజేపీ నాయకులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్‌అండ్‌బీ అతిథి గృహాన్ని అధునాతన సౌకర్యాలతో నూతనంగా నిర్మించాలని గత ప్రభుత్వం రూ.6.25కోట్లను కేటాయించగా, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆ జీవోను రద్దు చేసి మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంగా మార్చి, ఇందిరాభవన్‌గా నామకరణం చేయడం సిగ్గుచేటన్నారు. దీంతో జిల్లా కేంద్రానికి వచ్చే అతిథులకు వసతి సౌకర్యం లేక, ప్రజలను కలిసేందుకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. క్యాంప్ కార్యాలయాన్ని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంగానే ఉంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, కన్వీనర్ బండారు ప్రసాద్, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, పకీరు మోహన్‌రెడ్డి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, బీపంగి జగ్జీవన్ కనకయ్య, గుండ్లపల్లి శాంతిస్వరూప్, కటకం శ్రీధర్, పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

ఏటీడీవో శ్రీనివాసులు

పెద్దవూర, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు సీజనల్ వ్యాధులకు గురికాకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఏటీడీవో ఎం.శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. హాస్టల్ రికార్డులు, స్టోర్ రూమ్, వంటగది, తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల సిబ్బందితో సమావేశం నిర్వహించి విద్యార్థులు సీజనల్ వ్యాధులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆహార పదార్థాలను వేడిగా అందించాలన్నారు. ఆయన వెంట పాఠశాల హెచ్‌ఎం డి.బాలాజీ, హాస్టల్ వార్డెన్ కొల్లు బాలకృష్ణ, ఉపాధ్యాయులు రాంరెడ్డి, ఏఎన్‌ఎం జ్యోతి, సిబ్బంది కమలమ్మ, నాగేందర్, రాము, లింగయ్య, సాంబయ్య, తదితరులు ఉన్నారు.



హాస్టల్ సిబ్బందితో మాట్లాడుతున్న ఏటీడీవో శ్రీనివాసులు

విద్యావేత్త చిన వెంకట్‌రెడ్డి

కన్నుమూత 6



సాగర్ 26 గేట్ల నుంచి

నీటి విడుదల

అలుగుపోస్తున్న డిండి రిజర్వాయర్ 7

నార్కట్‌పల్లి పెద్ద చెరువు పేరు మార్పు

వేణుగోపాలస్వామి చెరువుగా నామకరణం 7

వైభవంగా మార్కండేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

చింతపల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటేశ్వరనగర్‌లోని మార్కండేయ స్వామి ఆలయంలో 19వ వార్షికోత్సవం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయంలో శివుడి పంచమృతాభిషేకంతో పాటు సహస్రనామ పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి కులకర్ణి మంజునాథ్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు

తక్కెళ్లపల్లిలో ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం

చింతపల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి) మండలంలోని తక్కెళ్లపల్లిలో ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం జై భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగాగణపతి పూజ, స్వస్తిపుణ్యావాచనం, అఖండదీపారాధన, రక్షబంధనం తదితర పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో బ్రాహ్మణులు డేరం భాస్కర్ శర్మ, వైద్యుల రవీంద్రనాథ్‌శర్మ పాలొ న్నారు

మునిసిపల్ దుకాణాలకు వేలం వేయాలి

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని ఎన్టీఆర్ మునిసిపల్ కాంప్లెక్స్‌లోని దుకాణాలు (బాడుగ) వేలం వేయాలని కోరుతూ బీజేపీ నాయకులు బుధవారం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సజ్జల నాగిరెడ్డి మాట్లాడుతూ కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తులో దుకాణాలు నిర్మించి వేలం వేయడం మరిచిపోయారన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని దుకాణాల లీజుదారులు ఇతరులకు అధిక అద్దెకు ఇచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నార న్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కనపర్తి సత్యప్రసాద్, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, చిలుకూరి శ్యాం, రేపాల పురుషోత్తంరెడ్డి, బంటు సైదులు, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, రవిబాబు, వేణు, సోములు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యమే మహాభాగ్యమని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్గిరెడ్డి భీమార్జున్‌రెడ్డి అన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం కళాశాల విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ నిర్ధారణ, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి బ్లడ్ గ్రూప్ ఏమిటో వారు కచ్చితంగా తెలుసుకుంటే ఆపద సమయాల్లో అవసరమొస్తుందని, రక్తదానం చేసేందుకు ఈజీ అవుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్ గుమ్మడి, శేఖర్‌రెడ్డి, పందిరి వేణు, నాయుడు, రాంబాబు పాల్గొన్నారు.

నిడమనూరు పాఠశాలకు రెండు బహుమతులు



ప్రశంసాపత్రాలు అందుకుంటున్న ఉపాధ్యాయులు

నిడమనూరు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నిర్వహించిన టీఎల్ఎంలో నిడమనూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రూపొందించిన బోధన అభ్యాసన ఉపకరణాలు రెండు బహుమతులు గెలుచుకున్నాయి. మండలంలోని 30 పాఠశాలలకు చెందిన 50 మంది ఉపాధ్యాయులు టీఎల్ఎం మేళాలో పాల్గొని వివిధ సబ్జెక్టులకు సంబంధించిన బోధన అభ్యాసన ఉపకరణాలు ప్రదర్శించారు. ఇందులో నిడమనూరు ప్రాథమిక పాఠశాలకు చెందిన కర్నాటి శ్రీనుకుమార్, కోడి స్వాతి అనే ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేందుకు తయారు చేసిన బోధన సామగ్రి ఉపకరణాలకు రెండు బహుమతులు లభించాయి. ఈ మేరకు వారు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

బంకాపురం కల్వర్టుపై బ్రిడ్జి నిర్మించాలి: సీపీఎం

నిడమనూరు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బంకాపురం కల్వర్టు వద్ద తక్షణమే బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో ఆయన బుధవారం కల్వర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కల్వర్టు తెగిపోవడంతో వివిధ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడమే కాకుండా ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు కొండేటి శ్రీను, కందుకూరి కోటేష్, నల్లబోతు సోమయ్య, చంద్రశేఖర్, వింజమూరి శివ, కుంచం శేఖర్, బాలనారాయణ, మహేష్, రామరాజు, యశోద, కేశవులు, మస్తాన్ పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

తిరుమలగిరి(సాగర్), ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాయకునితండాలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి అనువైన స్థలాలను అనువైన స్థలాలను విద్యుత్ శాఖ మిర్యాలగూడ డీఈ శ్రీనివాసచారి పరిశీలించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే సబ్‌స్టేషన్‌కు సంబంధించిన పనులను ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి మొత్తం 350 ఇళ్లుండగా 270 ఇళ్లకు విద్యుత్ మీటర్లు ఉన్నట్లు గుర్తించారు. మిగిలిన వారు కూడా వెంటనే విద్యుత్ మీటర్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట సబ్ ఇంజనీర్ శేఖర్, అసిస్టెంట్ లైన్‌మెన్ కొండలు, స్థానిక నాయకులు మెరావత్ మునినాయక్, జటావత్ బిక్కునాయక్, మెరావత్ బిచ్చాలు, ముడావత్ రామారావు, సపావత్ ముని, నాగా, బనావత్ సక్రు పాల్గొన్నారు.

కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి సతీష్‌గౌడ్

దేవరకొండ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): దేవరకొండ, కొండమల్లేపల్లి పట్టణాలలో ప్రభుత్వ అనుమతిలేకుండా నడుస్తున్న కోచింగ్ సెంటర్ల నిర్వాహకులపై చర్య తీసుకోవాలని బీసీ రాజకీయ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి సతీష్‌గౌడ్ కోరారు. బుధవారం దేవరకొండలో జరిగిన బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది విద్యను వ్యాపారంగా మార్చి అనుమతులులేకుండా కోచింగ్ సెంటర్లు, ప్రైవేట్ హాస్టళ్లను నిర్వహిస్తూ పిల్లల భవిష్యత్‌తో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించి అనుమతులేకుండా కొనసాగుతున్న కోచింగ్ సెంటర్‌ల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు తోటపల్లి మల్లేష్, మండల అధ్యక్షుడు పోతరాజు ధన్‌రాజ్, సత్యం, సింధుగౌడ్, మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణం


ఆటోలో నిలబడి వెళ్తున్న విద్యార్థులు

ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఆటోలో కనీసం పరిమితి ఏడుగురు వ్యక్తుల కంటే ఎక్కువగా ఉండకూడదు. ఆటో డ్రైవర్ పక్క సీట్లో ఎవరిని కూర్చోబెట్టకూడదు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ పలువురు ఆటో డ్రైవర్లు పరిమితికి మించి దాదాపు 20 మంది విద్యార్థులను ఎక్కించుకుంటున్నారు. పోలీసులు, మోటార్ వెహికిల్ అధికారులు తనిఖీలు చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

(ఆంధ్రజ్యోతి- కొండమల్లేపల్లి)

గేటుకు మరమ్మతు చేపట్టరూ

● 20 రోజుల క్రితం విరిగిన ప్రభుత్వ కళాశాల గేటు కొండీ


ప్రమాదకరంగా ఉన్న ప్రభుత్వ కళాశాల గేటు

(ఆంధ్రజ్యోతి- మిర్యాలగూడ టౌన్) మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ కళాశాల ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన గేటు కొండీలు విరిగి మూడు వారాలవుతోంది. కళాశాలతో పాటు ఇదే ప్రాంగణంలో ఉన్నత పాఠశాల, బధిరుల విద్యాలయం ఉంది. కళాశాల మైదానం విశాలవంతంగా ఉండటంతో చుట్టుపక్కల విద్యార్థులు ఇక్కడే క్రీడా సాధన చేస్తుంటారు. ఇంత ఆదరణ ఉన్న మైదానానికి దాతలు బారీఆర్చ్ నిర్మించి, దృఢంగా రెండు విభాగాలుగా ఉన్న గేటును ఏర్పాటు చేయించారు. అయితే అందులో గేటు కొండీలు విరిగిపోగా, ఒక వైపు నకు ఒరిగి ప్రమాదకరంగా ఉంది. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కోరగా గేటు మరమ్మతు విషయం ఎమ్మెల్యే బీఎల్ఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు, గేటు మరమ్మతుకు ప్రత్యేక నిధులు ఏమి లేవని చెప్పారు. వాకర్స్ క్లబ్ సభ్యుల సహకారంతో త్వరలో గేటు రిపేర్ చేయిస్తామని తెలిపారు. అప్పటి వరకు ప్రమాదం జరగకుండా సపోర్ట్ పెట్టిం చినట్లు పేర్కొన్నారు.

త్వరగా మరమ్మతు చేపట్టాలి



కళాశాల మైదానం గేటుకు త్వరలో మరమ్మతు చేపట్టాలి. గేటును తాత్కాలికంగా ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. మైదానం ఎం తో మంది వాకర్స్‌కు ఉపయోగకరంగా ఉంది.

- నూకల వేణుగోపాల్‌రెడ్డి, వాకర్స్‌క్లబ్ వ్యవస్థాపకులు(ప్రభుత్వ కళాశాల మైదానం)

సమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్


భీమనపల్లిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

గుడిపల్లి(పెద్దఅడిశర్లపల్లి),ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే బాలునాయక్ తెలిపారు. మండలంలోని జి.భీమనపల్లి గ్రామంలో ఉదయం ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలు సందర్శించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌కు రెండు కళ్ల లాంటివని అన్నారు. గ్రామస్థాయిలో గుర్తించిన సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్‌రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, యెల్గురి మధుసూదన్‌రెడ్డి, కుక్కల గోవర్ధన్‌రెడ్డి, వంగాల వెంకట్‌రెడ్డి, పాల్వాయి వెంకట్‌రెడ్డి, ఉన్నారు.

అర్హులకు మాత్రమే ఇళ్లు కేటాయించాం

అర్హులైన పేదలకు మాత్రమే ఇళ్లు కేటాయించామని, పేదలకు ఇళ్లు అందించడం కన్నా సంతోషం మరొటి లేదని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మండలంలోని జి.భీమనపల్లి, కొదండపురం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవ్వరైన డబ్బులు వసూలు చేస్తే చర్యలు ఉంటాయని, ప్రజాపాలనలో ప్రజలందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం అక్కంపల్లి 7 బీ హైలెవల్ కాలువకు నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

దేవరకొండ : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో బుధవారం దేవరకొండ నియోజకవర్గ విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానన్నారు. దేవరకొండ ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో వర్కింగ్ జర్నలిస్టు యూనియన్, ఐజేయూ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు గాదె గిరిధర్‌రావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వైఎస్ కర్నాకర్, జర్నలిస్టులు కృష్ణగౌడ్, సైదులు, అంజన్, ఇలియాజ్ పాల్గొన్నారు.

నిడమనూరు పోలీస్‌స్టేషన్ ప్రారంభం నేడు

● హాజరుకానున్న కలెక్టర్, ఎస్పీ ఎమ్మెల్యే


నిడమనూరులో నూతన పోలీస్‌స్టేషన్

నిడమనూరు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నిడమనూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కాంప్లెక్స్ భవనంలో ఏర్పాటు చేసిన పోలీస్‌స్టేషన్‌ను గురువారం ప్రారంభించనున్నారు. ప్రారంభానికి స్టేషన్‌ను ముస్తాబు చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, డీఎస్పీ రాజశేఖర్‌రాజుతో పాటు స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి తదితరులు స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కానున్నారు. ప్రస్తుతం ఉన్న నిడమనూరులో పోలీస్‌స్టేషన్ భవనం మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన భవనం కావడంతో పూర్తిగా శిథిలమైంది. తరచుగా పైకప్పు పెచ్చులు ఊడిపడు తూ ప్రమాదకరంగా మారింది. ఇటీవల పోలీస్‌స్టేషన్‌ను తనిఖీకి వచ్చిన జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌కు స్థానిక ఎస్‌ఐ ఉప్పు సురేష్ స్టేషన్ పరిస్థితి వివరించారు. దీంతో భద్రత దృష్ట్యా సురక్షిత భవనంలోకి పోలీస్‌స్టేషన్‌ను మార్చాలని సూచించారు. ఈ క్రమంలో కలెక్టర్ అనుమతితో మం డల పరిషత్ కాంప్లెక్స్ భవనంలోకి స్టేషన్‌ను మార్చేందుకు ఏర్పాట్లు చేశారు. భవనంలో అవసరమైన అన్ని మరమ్మతులు, సీసీ కూడా వేశారు. ఆవరణలో మొక్కలు ఏర్పాటు చేసి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. కాగా ఇదే భవనంలో పదేళ్లుగా మునిసిఫ్ కోర్టు కార్యకలాపాలు నిర్వహించారు. ఇటీవలే కోర్టు నిర్వహణకు రూ.5.25 కోట్ల నిధులతో పక్కా భవనం నిర్మించారు. దీంతో కాంప్లెక్స్ భవనం ఖాళీగా ఉండటంతో అందులోకి పోలీస్‌స్టేషన్‌ను తరలిస్తున్నారు. భవనాన్ని వినియోగిస్తున్నందుకు నెలకు రూ.11, 312 వేలు మండల పరిషత్ కార్యాలయానికి అద్దె చెల్లించనున్నారు. పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

హాలియా,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగానిర్వహించుకోవాలని హాలియా సీఐ సతీష్‌రెడ్డి సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసుకునే విగ్రహాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గ్రామాల వారిగా ప్రతి విగ్రహానికి ఒక నంబర్ ఉంటుందని, ఆ నంబర్ ఆధారంగా నిమజ్జనం సమయంలో పోలీస్ వారికి విషయాన్ని తెలిపి నిమజ్జనం చేసుకోవాలన్నారు. ఘర్షణలకు తావు లేకుండా నిమజ్జన కార్యక్రమాలు చేపట్టుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. సమావేశంలో ఎస్.ఐ. సాయిప్రశాంత్ ఉన్నారు.

భీమారం-సూర్యాపేట రోడ్డును పూర్తి చేయించండి


సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్‌కు వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎంపీటీసీ పరశురాములు

మిర్యాలగూడ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): పదేళ్లుగా భీమారం-సూర్యాపేట రోడ్డును పూర్తి చేయని కాంట్రాక్టర్‌పై చర్యతీసుకుని రోడ్డు పూర్తి చేసేలా చూడాలని మాజీ ఎంపీటీసీ రెమిడాల పరశురాములు కోరారు. ఈ మేరకు బుధవారం మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కట్‌పల్లి-అద్దంకి రహదారి నుంచి శెట్టి పాలెం వయా భీమారం సూర్యాపేట వరకు రోడ్డు విస్తరణకు పదేళ్ల క్రితం నిధులు మంజూరు కాగా నేటి వరకు పలు చోట్ల బ్రిడ్జిలు నిర్మించక పోవడంతో వర్షాలకు గుంతలు పడి ప్రయాణం ఇబ్బందికరంగా మారిందన్నారు. మూడు జిల్లాలకు దగ్గర దారి అయిన ఈ రోడ్డును పూర్తి చేయకపోవడంతో సుమారు 12 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పలుమార్లు వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాలు కావడం. ప్రాణాలు కూడా కోల్పోయినట్లు పేర్కొన్నారు .

మద్యం దుకాణాల లైసెన్స్ ఫీజు పెంపు

(5వ పేజీ తరువాయి)

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 15,266 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు ఫీజుల కింద ప్రభుత్వానికి రూ. 305.32కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. నల్లగొండ జిల్లాలో 155 మద్యం దుకాణాలకు 7,047 దరఖాస్తులు, యాదాద్రి జిల్లాలో 82 మద్యం దుకాణాలకు 3,969 దరఖాస్తులు, సూర్యాపేట జిల్లాలో 99 మద్యం దుకాణాలకు 4,250 దరఖాస్తులు వచ్చాయి. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలు ఏపీ రాష్ట్ర సరిహద్దులో ఉండటంతో మద్యం వ్యాపారులు ఆ ప్రాంతం నుంచి వచ్చి ఈ సారి దరఖాస్తు చేసే అవకాశం ఉంది. గతం కంటే దరఖాస్తు ఫీజు రూపంలో ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరనుంది.

ఆరు స్లాబ్‌ల ద్వారా లైసెన్స్ జారీ

మద్యం దుకాణాలను ఆరు స్లాబ్‌ల ద్వారా కేటాయింపు చేయనున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5వేల వరకు జనాభా ఉన్న ప్రాంతంలో ఎక్సైజ్ ట్యాక్స్ రూ.50లక్షలు ఉంటుంది. 5వేల- 50వేలు జనాభా ఉన్న ప్రాంతంలో మద్యం దుకాణం కేటాయింపునకు రూ.55లక్షల ట్యాక్స్, 50 వేల-లక్ష జనాభా ఉన్న ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటుకు రూ.60లక్షల ట్యాక్స్, లక్ష-5లక్షల జనాభా ఉన్న ప్రాంతంలో రూ.65లక్షల ట్యాక్స్, 5-20లక్షల జనాభా ఉన్న ప్రాంతంలో రూ.85లక్షల ట్యాక్స్, 20లక్షలకు పైగా జనాభా ఉన్న ప్రాంతంలో రూ.1.10కోటి ట్యాక్స్ ఉంటుంది. ఈ లైసెన్స్ ఫీజును ఆరు విడతల్లో చెల్లించే అవకాశం వ్యాపారులకు ఉంటుంది. గతంలో అత్యధికంగా మద్యం వ్యాపారులు మహిళల పేరుతో దరఖాస్తులను కొనుగోలు చేసి దాఖలు చేశారు. ఈసారి కూడా మహిళలు పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. చాలా మంది దరఖాస్తుదారులు స్నేహితులు, వ్యాపారులతో కలిసి దరఖాస్తు చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దరఖాస్తుల ఫీజు పెరగడంతో మద్యం వ్యాపారులు ఇతరులతో కలిసి డబ్బు సమకూర్చుకొని రంగంలోకి దిగనున్నారు. గతంలో చాలా మంది బృందాలుగా ఏర్పడి 10 నుంచి 20 దుకాణాల వరకు దాఖలు చేసిన సందర్భాలు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం నోటిఫికేషన్ విడుదలైనందున ఈ సంవత్సరం అదనంగా కొత్త దుకాణాల అనుమతి లేదని తెలుస్తోంది. పాత దుకాణాల సంఖ్య ఆధారంగానే షెడ్యూల్ విడుదల చేయనున్నారు.

సాధారణంగా ఉన్న దుకాణాల కంటే కొత్త దుకాణాలు పెరగాలంటే జనాభా లెక్కలు రావాల్సి ఉంటుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం సగటున ప్రతీ 5వేల మందికి ఒక మద్యం దుకాణం చొప్పున గతంలో మాదిరిగానే ప్రస్తుతమూ అదే ప్రకారం మద్యం దుకాణాలు కేటాయించనున్నారు.

పర్యావరణహితమైన నానో యూరియా వాడాలి

వేములపల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి):పర్యావరణహితానికి తోడ్పడుతూ వ్యవసాయానికి లాభసాటిగా ఉండే నానో యూరియా, డీఏపీని ప్రతి రైతు వినియోగించాలని మండల వ్యవసాయాధికారి కిశోర్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద నానో డీఏపీ, ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. నానో యూరియా, డీఏపీ బస్తాలతో పోలిస్తే బరువు తక్కువగా ఉండి ఎక్కడికైనా రైతులు చేరవేసుకునేందుకు సులభతరంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు నితిన్, రమేష్, సీఈవో రవీందర్‌రావు, రైతులు పాల్గొన్నారు.

● మాడ్గులపల్లి : రైతులు నానో యూరియా వాడకం పట్ల దృష్టి సారించాలని ఏవో శివరాంకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని రైతులతో ఆయన మాట్లాడుతూ రైతులు ఎక్కువగా నానో యూరియాను పంటలపై స్ప్రే చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయ సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా ఏదయా !

(5వ పేజీ తరువాయి)

చేసుకున్నట్లు సమాచారం.

అవసరానికి మించి వినియోగం

రైతులు అవసరానికి మించి పత్తి, వరికి యూరియాను వినియోగిస్తున్నట్లు వ్యవసాయ శాఖతో పాటు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. వరి నాట్లు మొదలు కోతలు వచ్చే సరికి ప్రతీ ఎకరాకు 100కిలోలకు పైగా వినియోగిస్తున్నారని, ఇది సాధారణ వినియోగం కంటే 30 కిలోలు అదనమని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎకరాకు 65కిలోల యూరియా వాడాల్సి ఉండగా, 100కిలోలను వినియోగిస్తుండటంతో భూసారం దెబ్బతినే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. యూరియా అధికంగా వినియోగిస్తేనే దిగుబడి అధికంగా ఉంటుందని రైతులు భావిస్తుండటం వల్లే ఎరువుల వినియోగం పెరిగి కొరత ఏర్పడుతోందని వ్యవసాయశాఖ పేర్కొంటోంది. పంటల సాగులో యూరియా అధిక వినియోగంతో ముప్పు ఏర్పడుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం స్పష్టం చేస్తున్నాయి. యూరియాకు బదులు సహజ ఎరువులతో పాటు కాంప్లెక్స్ ఎరువులు వినియోగించాలని అధికారులు సూచిస్తున్నారు. పశుగణన గణనీయంగా పడిపోవడంతో యాంత్రీకరణతో ఆధునిక వ్యవసాయం చేయడం వల్ల పశువుల ఎరువు కనుమరుగై పోయింది. దీంతో యూరియా వినియోగం అధికమైంది. వరి, పత్తి పంటలు ఏపుగా పెరిగేందుకు తక్కువ ధరకే రూ.266కే బస్తా యూరియా లభిస్తుండటంతో వినియోగం ఎక్కువైంది. కేంద్ర ప్రభుత్వం కర్నాటక, గుజరాత్ రాష్ట్రాల నుంచి 50వేల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణకు కేటాయించింది. అందులో నల్లగొండ జిల్లాకు 4వేల మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం ఉంది. రెండున్నర నెలలుగా యూరియా సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకున్నా, తాజాగా సమస్య ఏర్పడంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు

జిల్లాలో యూరియా కొరత లేదు. బుధవారం 1,000 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. ఈ నెల 21న మరో 2వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తుంది. నెలాఖరు నాటికి 4వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుంది. యూరియాను అవసరం మేరకు వినియోగించాలి. అధికంగా యూరియా వేయడం వల్ల భూసారం తగ్గుతుంది. కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఎరువుల నిల్వలను సమీక్షిస్తున్నాం. రైతులకు ఇబ్బంది లేకుండా పర్యవేక్షిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నాం.

-పి.శ్రవణ్‌కుమార్, జేడీఏ

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ గొప్ప నాయకుడు


రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తేన్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

మిర్యాలగూడ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ దేశం గర్వించ గొప్ప నాయకుడని ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు రాజీవ్‌గాంధి జయంతి సందర్భంగా పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. భారతదేశానికి టెక్నాలజీని అందించిన తొలి ప్రదాని అని అన్నారు. 1986లో జాతీయ విద్యావిధానాన్ని దేశమంతా విస్తరిస్తూ జవహర్ నవోదయ విద్యాలయాలను స్థా పించారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైబూబ్ అలీ, చిరుమర్రి కృష్ణయ్య, చిలుకూరి బాలు, పొదిల శ్రీనివాస్, గాయం ఉపేందర్‌రెడ్డి, గోపగాని మాధవి, బసవయ్యగౌడ్, గందం రామకృష్ణ, సిద్దూ నాయక్ పాల్గొన్నారు.

● చింతపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, సీనియర్ నాయకులు ఎరుకుల వెంకటయ్య గౌడ్, అంగిరేకుల గోవర్ధన్, కొండూరి పవన్‌కుమార్, ఎండీ జహంగీర్, రియాజ్‌పాష, ఖలీల్‌బేగ్, తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయంలో వైద్య శిబిరం

హాలియా,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా హాలియా మునిసిపల్ కార్యాలయంలో మెగా వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రామదుర్గారెడ్డి వ్యక్తిగత పరిశుభ్రత గురించి పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, మెడికల్ సిబ్బంది పారిశుధ్య కార్మికులకు, మెప్మా రిసోర్స్ పర్సన్లకు, సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో టీఎమ్‌సీ పద్మ,పర్యావరణ ఇంజనీర్ రవికుమార్ పాల్గొన్నారు.

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడిగా అనుదీప్

మిర్యాలగూడ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): బహుజన సమాజ్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడిగా వట్టెపు అనుదీప్ రాజు నియమితులయ్యారు. బుధవారం మిర్యాలగూడలో నిర్వహించిన బీఎస్పీ నియోజకవర్గ సమీక్ష సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీని అన్ని గ్రామాలకు విస్తరించేలా ప్రత్యేక కార్యాచరణ చేపడతామని అన్నారు. మేమెంతో మాకంత వాటా అనే నినాదంతో బడుగు బలహీన వర్గాల వారిని బీఎస్పీ జెండా కింద సంఘటిత పరుస్తామని అన్నారు. అనుదీప్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అన్ని గ్రామాల్లో గ్రామ కమిటీలను పునరుద్ధరించి సీనియర్ల నాయకత్వంలో బిఎస్పిని అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

సినిమా గైడ్: మిర్యాలగూడ: శ్రీనివాస : వార్-2, వెంకటేశ్వర: మహావతార్ నరసింహ రాఘవ: కూలీ, విట్రోస్: కూలీ, వార్-2,కింగ్‌డమ్ దేవరకొండ : మనోజ్ : వార్ 2 మైత్రి వెంకటేశ్వర : మహా అవతార్ నర్సింహ